సాక్షి 24|7
కర్నూలు
గురువారం 31-8-2017

అధికార పార్టీ హైడ్రామా

- నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ మీట్ జరగకుండా కుయుక్తులు
- అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి, తర్వాత కొట్టేసిన టీడీపీ కౌన్సిలర్లు
- కోరం లేక సమావేశం వాయిదా
- అభివృద్ధిపై టీడీపీకి చిత్తశుద్ధి లేదని చైర్‌పర్సన్ మండిపాటు 2లో ▶

కొద్దిరోజుల క్రితం మురిపించిన ఉల్లి.. ఇప్పుడు మళ్లీ కన్నీరు పెట్టిస్తోంది. ఉన్నట్టుండి ధర పతనం అవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటను అమ్ముకోలేక, అలాగని నిల్వ చేసుకోలేక అవస్థ పడుతున్నారు. కొందరు మాత్రం పొలాల్లోనే ఆరబెడుతున్నారు. మరికొందరు ధర మరింత పతనం అవుతుందేమోనన్న భయంతో అయినకాడికి అమ్మేసుకుంటున్నారు. ప్రస్తుత ధర ఏమాత్రమూ గిట్టుబాటు కావడం లేదని వారు వాపోతున్నారు.

ఉల్లి రైతు.. కంటతడి



కోడుమూరు మండలం వర్కూరు వద్ద ఉల్లి పంటను పొలంలోనే ఆరబెట్టిన దృశ్యం

- ధర మళ్లీ పతనం
- క్వింటాల్ రూ.2 వేలలోపు పడిపోయిన వైనం
- అమ్ముకోలేక, ఉంచుకోలేక రైతుల అవస్థలు
- గత ఏడాదిలాగే నష్టాలు తప్పవేమోనని ఆందోళన
- పొలాల్లోనే మురుగుతున్న పంట

కోడుమూరు రూరల్ :

మార్కెట్‌లో రోజురోజుకూ పతనమవుతున్న ఉల్లి ధర రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే.. తీరా దిగుబడి వచ్చే సమయానికి ధర పడిపోతోంది. గత ఏడాది ఉల్లికి ఏమాత్రమూ ధర లేక రైతులంతా తీవ్ర నష్టాలపాలయ్యారు. అప్పట్లో క్వింటాల్ రూ.200 కూడా అమ్ముడుపోకపోవడంతో చాలామంది పంటను మార్కెట్లలోనే వదిలేసి వచ్చారు. దారి ఖర్చులకు కూడా అప్పు చేసి తిరిగిరావాల్సి వచ్చింది. మరికొందరు పంట తొలగించకుండా పొలాల్లోనే వదిలేశారు. కనీసం ఈసారైనా మంచి ధర వస్తుందని ఆశించారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా 6,796 ఎకరాల్లో పంట సాగు చేశారు. గోనెగండ్ల, కోడుమూరు, మిడుతూరు, జూపాడుబంగ్లా, డోన్, ఆస్పరి, ప్యాపిలి మండలాల్లో ఎక్కువగా వేశారు. కోడుమూరు నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో 1,274 ఎకరాల్లో పంట సాగైంది. ప్రస్తుతం దిగుబడులు వస్తున్నాయి. ఇదే సమయంలో

మిగతా 2వ పేజీలో ▶

ఇంటిపైనే కూరగాయలు



మనకు నిత్యావసరమైన కూరగాయలు, ఆకుకూరల కోసం మార్కెట్‌కు వెళ్లాల్సిన పని ఉండదు. ఎంచక్కా ఇంటిపైనే పండించుకోవచ్చు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల భవనాలు దెబ్బతింటాయన్న భయమూ అవసరం లేదు. ఇంటిపై ఖాళీ ప్రదేశాల్లో కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు, పూలమొక్కలు, అలంకరణ మొక్కల సాగుకు ఉద్యాన శాఖ నుంచి 50 శాతం సబ్సిడీ లభిస్తుంది. ఈ రూఫ్‌గార్డెన్‌లను ఎలా ఏర్పాటు చేయాలి, వాటి ఉపయోగాలు, ప్రోత్సాహకాలు తదితర వివరాలు..

10లో ▶

ప్రలోభాలతోనే నంద్యాల గెలుపు

- అవినీతి సొమ్మును టీడీపీ విచ్చలవిడిగా పంపిణీ చేసింది
- సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని బెదిరించారు
- వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేశారు
- చంద్రబాబుకు దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- నందికొట్కూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఐజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య సవాల్

3లో

మత సామరస్యాన్ని చాటుదాం



కర్నూలులో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ముస్లింలు

- 2న గణేష్ నిమజ్జనం, బక్రీద్ వేడుకలు
- హిందూ ముస్లింలు శాంతియుతంగా మెలగాలి
- ఐక్యతా స్ఫూర్తితో జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలి
- శాంతి ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ

వివరాలు 16లో ▶

ఎఫ్‌ఎంబీల డిజిటలైజేషన్ వేగవంతం చేయండి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): ఫీల్డ్ మెజర్‌మెంటు బుక్ (ఎఫ్‌ఎంబీ)ల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ అనిల్‌చంద్ర పునీత సూచించారు.బుధవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిజిటలైజేషన్ నత్తనడకన సాగుతోందని, ఇలా అయితే ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా సాధికార సర్వేలో నమోదు కాని వారందరినీ నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక కేం ద్రాలు ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న వారిని నమోదు చేయాలన్నారు. మీసేవ కేంద్రాల నుంచి వచ్చిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని పేర్కొన్నారు. వీసీలో కర్నూలు నుంచి జేసీ ప్రసన్న వెంకటేష్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి వెంకటనారాయణ, సర్వే ఏడీ చిన్నయ్య, సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో పలువురికి పదోన్నతి

కర్నూలు(రాజ్‌విహార్): రోడ్డు రవాణా సంస్థ కర్నూలు రీజియన్‌లో పనిచేస్తున్న పలువురు మెకానికల్ ఉద్యోగులకు పదోన్నతి లభించింది. రీజినల్ మేనేజరు శ్రీనివాసులు సూచనల మేరకు డిప్యూటీ మెకానిల్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌లుగా పనిచేస్తున్న ఏడుగురికి మెకానికల్ సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ పర్సనల్ ఆఫీసర్ సర్దార్ హుసేన్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని ఒక డిపో నుంచి మరో డిపోకు బదిలీ చేశారు.

పేరు	ప్రస్తుత డిపో	బదిలీ అయిన డిపో
ఎస్. నాగరాజు	బనగానపల్లె	కోవెలకుంట్ల
ఎం. రాంభూపాల్	పత్తికొండ	బనగానపల్లె
కె. శంకరయ్య	నందికొట్కూరు	ఆత్మకూరు
ఇ. గోపాలుడు	కోవెలకుంట్ల	ఆళ్లగడ్డ
ఎం.ఎస్. అహ్మద్	ఆదోని	ఆదోని
బి. శంకర్	కర్నూలు–1	పత్తికొండ
కెబి. ఆంజనేయులు	ధర్మవరం	ఆదోని

అధికార పార్టీ హైడ్రామా





సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దేశం సులోచన

నంద్యాల :

నంద్యాల అభివృద్ధే తమ ధ్యేయమంటూ ఉప ఎన్నిక వేళ ఊదరగొట్టిన టీడీపీ నాయకులు..తమ అసలు ఆలోచనలు మాత్రం భిన్నమని రెండురోజులకే నిరూపించారు. అభివృద్ధి ఎలా పోయినా ఫర్వాలేదు గానీ.. రాజకీయంగా తమదే పైచేయి కావాలన్న రీతిలో వ్యవహరించారు. పట్టణంలో అభివృద్ధి పనులకు ఆమోదం కోసం బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్సార్ సీపీ, టీడీపీ కౌన్సిలర్లు హాజరయ్యారు. అయితే.. ముగ్గురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయారు. దీన్ని గ్రహించిన టీడీపీ కౌన్సిలర్లు అప్పటికప్పుడు కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించాలని పన్నాగం పన్నారు. అప్పటికే సమావేశానికి హాజరైనట్లు టీడీపీ కౌన్సిలర్లు గంగిశెట్టి విజయ్‌కుమార్, దియ్యాల సులోచన, నూర్జహాన్, హనీఫ్, సర్తాజ్‌లు రిజిష్టర్‌లో సంతకాలు చేశారు. వీరితో పాటు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు కూడా సంతకాలు పెట్టారు. ఇంతలోనే టీడీపీ ముఖ్య నాయకుల నుంచి ఆ పార్టీ కౌన్సిలర్లకు ఫోన్‌లో ఆదేశాలు రావడంతో వెంటనే వారు కౌన్సిల్ హాలు నుంచి బయటకు వచ్చారు. పార్టీ మారిన చైర్‌పర్సన్ దేశం సులోచన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. 12గంటల వరకు సభ్యుల కోసం చైర్‌పర్సన్ వేచిచూశారు. ధర్నాకు దిగిన టీడీపీ కౌన్సిలర్లు కొందరు అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకాలు పెట్టిన విషయాన్ని ముఖ్య నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు సంతకాలు చేసిన కౌన్సిలర్లు తిరిగి సమావేశం హాలులోకి వెళ్లి రిజిష్టర్ తీసుకొని వాటిని కొట్టేశారు.దీంతో సమావేశం నిర్వహించడానికి ముగ్గురు సభ్యులు తక్కువ కావడంతో కోరం లేదంటూ చైర్‌పర్సన్ వాయిదా వేశారు.

ఇలా అయితే అభివృద్ధి ఎలా?

నంద్యాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, ఇందుకోసం రూ.1,500 కోట్లు మంజూరు చేశామని చెబుతున్న ఆ పార్టీ నాయకులు పట్టణంలో అభివృద్ధి పనుల ఆమోదం కోసం నిర్వహించిన సమావేశం నుంచి బయటకు రావడాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించారు. ముగ్గురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు అనారోగ్యం కారణంగా రాకపోవడాన్ని గ్రహించిన టీడీపీ కౌన్సిలర్లు అప్పటికప్పుడు సమావేశం నుంచి వెళ్లిపోవడం తగదన్నారు. తద్వారా పట్టణంలో జరిగే అభివృద్ధి పనులను ఆపడం భావ్యం కాదన్నారు.

కోరం లేక వాయిదా

మునిసిపల్ సమావేశానికి ముగ్గురు కౌన్సిలర్లు తక్కువ కావడంతో కోరం లేక వాయిదా వేశాం. వచ్చే నెల జరిగే సమావేశానికి ఆ ముగ్గురు కౌన్సిలర్లు హాజరవుతారు. ఇప్పుడు వారు అనారోగ్య కారణాల వల్ల రాలేకపోయారు. టీడీపీ కౌన్సిలర్లు అభివృద్ధికి సహకరించాలి. నేను ఏనాడూ వారిని ఇబ్బంది పెట్టాలని చూడలేదు. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా సమావేశాన్ని రద్దు చేయించడం బాధాకరం. అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా నేను టీడీపీలోకి వెళ్లే ప్రసక్తే లేదు. **- చైర్‌పర్సన్ దేశం సులోచన**

ఉల్లి రైతు.. కంటతడి

▶ మొదటి పేజీ తరువాయి



కోడుమూరు మండలం కల్లపరి వద్ద ఉల్లిని ఆరబెడుతున్న రైతులు

ధర పతనం అవుతుండడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. క్వింటాల్ రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు అమ్ముడుపోతేగానీ రైతులకు గిట్టుబాటు కాదు. 20 రోజుల క్రితం ఈ మేరకు ధర పలికింది. అప్పట్లో అమ్ముకున్న వారు లాభపడ్డారు. తర్వాత ధర పడిపోతూ వస్తోంది. ప్రస్తుతం రూ.2 వేలలోపే ఉండడంతో రైతులకు దిక్కు తోచడం లేదు. ధర పెరుగుతుందన్న ఆశతో చాలామంది పంటను తొలగించి పొలాల్లోనే ఉంచుకుంటున్నారు. మరికొందరు పొలం గట్ల వెంట ఉల్లిగడ్డలను కుప్పలుగా ఆరబోసుకుని ధర కోసం ఎదురు చూస్తున్నారు. అయితే.. ధర పెరగకపోగా మరింత దిగజారుతుండడంతో ఉల్లిని ఎక్కువకాలం ఉంచితే కుళ్లిపోయే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారు.

ఎకరాకు రూ.60 వేల దాకా పెట్టుబడి .. ఉల్లి పంట సాగుకు రైతులు ఎకరాకు రూ.60 వేల దాకా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఉల్లి నారుకు రూ.10 వేలు, నాటేందుకు రూ.6–8 వేలు, పురుగు మందులు, ఎరువులకు రూ.10 వేలు, సేద్యం, కలుపుతీతకు రూ.15 వేలు, పంట కోతకు రూ.12 వేల చొప్పున వెచ్చించాల్సి వస్తోంది. పంట బాగా పండితే 60–70 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాల్ రూ.2,500లకు పైగా అమ్ముడుపోతేనే రైతులు లాభపడతారు. ఈసారి వర్షాభావం కారణంగా ఉల్లిగడ్డలు సరైన సైజులో ఊరలేదు. దీనివల్ల ఆశించిన దిగుబడి రావడం లేదు. దీనికితోడు ధర కూడా తగ్గిపోతుండడంతో రైతులు నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ఎగుమతులకు అవకాశం ఇవ్వకపోవడంతోనే ఉల్లి ధర తగ్గుతోందని, వెంటనే స్పందించి మద్దతు ధర కల్పించాలని వారు కోరుతున్నారు.

కర్నూలు మార్కెట్లో ఈ నెలలో ఉల్లి సగటు ధర ఇలా.. (క్వింటాల్‌కు)

తేదీ	ధర
16	రూ.1,730
17	రూ.1,800
18	రూ.1,760
19	రూ.1,730
20	రూ.1,760
22	రూ.1,790
23	రూ.1,790
24	రూ.1,730
26	రూ.1,680
28	రూ.1,570
29	రూ.1,540
30	రూ.1,650

పెట్టుబడికి సరిపోయింది



ఎకరన్నర విస్తీర్ణంలో ఉల్లి సాగు చేశా. తీరా దిగుబడి వచ్చే సమయంలో ధర తగ్గిపోయింది. క్వింటాల్ రూ.1,400 ప్రకారం అమ్ముకున్నా. వచ్చిన డబ్బు పంట పెట్టుబడులకే సరిపోయింది. మా కష్టమంతా నేలపాలైంది.

– పాండురంగడు, కల్లపరి

పంటంతా పొలంలోనే పెట్టుకున్నా



ఎకరా పొలంలో ఉల్లి సాగు చేశా. పంట వచ్చే సమయానికి ధర లేకుండా పోయింది. ప్రస్తుతమున్న ధరకు అమ్మితే పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు. తొలగించిన ఉల్లి పంటనంతా రెండు వారాల నుంచి పొలంలోనే పెట్టుకున్నా. ధర కోసం ఎదురు చూస్తున్నా.

– రాముడు, వర్కూరు

ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లివ్వండి

ఐఏబీలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

సాక్షి ప్రతినిధి, అనంతపురం :



ఆలూరు బ్రాంచ్ కెనాల్ (ఏబీసీ)కు నీళ్లివ్వాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో బుధవారం నీటిపారుదల సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహించారు. మంత్రులు దేవినేని ఉమ, కాలవ శ్రీనివాసులుతో పాటు అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఖాజాపూర్ రిజర్వాయర్ ఎండిపోయిందన్నారు. ఏబీసీ కింద 15 వేల ఎకరాల ఆయకట్టు ఉందని గుర్తు చేశారు. మొదట తాగునీరు విడుదల చేయాలని కోరారు. హంద్రీ–నీవా ద్వారా నీరు వస్తే ఆ నీటిని ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు విడుదల చేయాలన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తుంగభద్రడ్యాంలో ప్రస్తుతం 64 టీఎంసీల నీరు ఉందని, దామాషా ప్రకారం హెచ్చెల్సీకి 9.8 టీఎంసీలు కేటాయించారని, ఈ నీటిని పూర్తిగా తాగునీటికే వినియోగిస్తామని చెప్పారు. ప్రస్తుతం డ్యాంలో ఇన్‌ఫ్లో ఆశాజనకంగా ఉందని, మంచి వర్షాలు కురిసి, డ్యాంలో నీటి లభ్యత పెరిగితే సాగునీటి గురించి ఆలోచిస్తామన్నారు.

- జేసీ ఆదేశాలు బేఖాతరు
- మిగిలిపోయిన రంజాన్ తోఫా కిట్లను అప్పగించని పలువురు డీలర్లు
- బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకున్న వైనం
- పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- కర్నూలు నగర డీలర్ల తీరు మరీ ఘోరం

తోఫా..స్వాహా!

రేషన్ కార్డు కలిగిన ప్రతి ముస్లిం కుటుంబానికి రంజాన్‌తోఫా (రంజాన్ పండగ సరుకులు) ఇవ్వాలని జిల్లాకు 2,24,303 కిట్లు కేటాయించారు. ఇందులో 1,94,383 కిట్లను పంపిణీ చేశారు. మిగిలిన 29920 కిట్లను సంబంధిత స్టాక్‌పాయింట్లలో అప్పగించాల్సి ఉండగా ఇప్పటి వరకు చాలా మంది డీలర్లు ఆ పని చేయలేదు. ఆ సరుకులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అరకోటికిపైగా సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.



కర్నూలు(అగ్రికల్చర్):

రంజాన్ తోఫా కానుకల కింద జూన్‌నెలలో కిలో చక్కెర, 2కిలోల సేమియా, 5కిలోల గోధుమ పిండి, 100 గ్రాముల నెయ్యితో కూడిన కిట్లు జిల్లా మొత్తానికి 2,24,303 కేటాయించారు. రేషన్ కార్డు కలిగిన ముస్లిం కార్డుదారులందరికీ ఈ-పాస్ మిషన్‌ల ద్వారా పంపిణీ చేయగా డీలర్ల దగ్గర 29920 కిట్లు మిగిలిపోయాయి. వీటిని డీలర్ల నుంచి వెనక్కి తీసుకొని చక్కెర, గోధుమ పిండిలను సబ్సిడీ ధరల ప్రకారం కార్డుదారులకు పంపిణీ చేయాలని, నెయ్యి, సేమియాలను సంక్షేమ హాస్టళ్లకు తరలించాలి పౌరసరఫరాల శాఖ ఆదేశించింది. కొంతమంది డీలర్లు తోఫా సరుకులను వెనక్కి ఇచ్చినా 60శాతంపైగా డీలర్లు వెనక్కి ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తోఫా కానుకలను కర్నూలు నగరంలో ఏఎస్ఓ, ఇతర ప్రాంతాల్లో సీఎస్‌డీటీలు, తహసీల్దార్లు డీలర్ల నుంచి వెనక్కి తెప్పించాల్సి ఉంది. కాని ఎవ్వరికి వారు నిర్లక్ష్యం వహించడంతో డీలర్ల పంట పండింది.

మిగిలిన తోఫా కానుకలు, వెనక్కి ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి

కానుక	మిగిలినవి	వెనక్కి ఇచ్చినవి	స్వాహా చేసినవి
గోధుమ పండి(5కిలోలు)	28863	13640	15223
చక్కెర(కిలో ప్యాకెట్లు)	29151	13474.5	15677
సేమియా(2కిలోప్యాకెట్లు)	29151	13546	15605
నెయ్యి(100గ్రా.. ప్యాకెట్లు)	29151	13656	15495

జేసీ ఆదేశాలు బేఖాతరు

మిగిలిపోయిన సరుకులను సంబందిత స్టాక్ పాయింట్లలో అప్పగించాలని జాయింట్ కలెక్టర్ జూలై మొదటి వారంలో ఆదేశాలు ఇచ్చారు. అయితే, చాలా మంది డీలర్లు ఏ మాత్రం ఖాతరు చేయకపోవడం గమనార్హం. తోఫా కానుకలను వెనక్కి ఇవ్వకపోతే వాటి పూర్తి ధర రూ.301 ప్రకారం చెల్లించాల్సి ఉంది. వందలాది మంది డీలర్లు ఇటు సరుకులను వెనక్కి ఇవ్వలేదు... వాటికి సంబంధించిన నగదు చెల్లించలేదు. క్యారీబ్యాగ్ మినహాయించి వెనక్కి ఇవ్వని వాటి మొత్తం విలువ రూ.45 లక్షలు ఉంటుందని అంచనా.

కర్నూలు డీలర్లను అడిగే వారే లేరు!

కర్నూలు నగరంలో 161 చౌకదుకాణాలు ఉన్నాయి. ఇక్కడ ప్రజాపంపిణీని పర్యవేక్షించాల్సిన బాధ్యత అర్బన్ ఏఎస్‌ఓపై ఉంది. ఈయన ఎప్పుడు విధుల్లో ఉంటారో.. ఎప్పుడు సెలవుల్లో వెళ్తారో తెలియని పరిస్థితి. తోఫా కానుకలను వెనక్కి ఇవ్వడానికి తీసుకున్న చర్యలు నిల్. కర్నూలు నగరంలో మొత్తంగా 7804 కిట్లు పంపిణీ కాలేదు. ఇందులో 2779 గోధుమ పిండి ప్యాకెట్లు, చక్కెర కిలో ప్యాకెట్లు 2816, సేమియా 2కిలోల ప్యాకెట్లు 2779, నెయ్యి ప్యాకెట్లు 2822 మాత్రమే వెనక్కి ఇచ్చారు. మిగిలిన వాటిని డీలర్లు స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మెడాల్ పరీక్షలు సక్రమంగా జరగడం లేదు

- ఇళ్లల్లో ప్రసవాలు ఎక్కువగా ఉన్నాయి
- రాష్ట్ర నోడల్ అధికారి అరుణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో మెడాల్ సంస్థ నిర్వహించే వైద్యపరీక్షలు సక్రమంగా జరగడం లేదని వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ అరుణ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్యపరీక్షల నివేదికలు సక్రమంగా రావడం లేదని, అనుకున్నస్థాయిలో వారు పరీక్షలు చేయడం లేదని మండిపడ్డారు. ఈ మేరకు వాటిని మెడికల్ ఆఫీసర్లు సమీక్షించాలని ఆదేశించారు. చంద్రన్న సంచార చికిత్స వాహనాలు ఏఏ గ్రామాలకు వెళ్తున్నాయో తెలుసుకుని, వాటిని పరిశీలించి నివేదిక పంపించాలన్నారు. వాహనాల్లో బీపీ, షుగర్ మందులు లేవని పలువురు మెడికల్ ఆఫీసర్లు ఆయన దృష్టికి తీసుకురాగా వాటిని సమకూర్చుతామన్నారు. అలాగే ఆశా వర్కర్లకు ప్రోత్సాహక నగదు విడుదల చేయాలన్నారు. జిల్లాలోని ఆదోని ప్రాంతంలో అధికంగా ఇళ్లల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయని, ఈ పరిస్థితిలో మార్పు రావాలన్నారు. సీహెచ్‌సీల్లో సైతం సిజేరియన్ ఆపరేషన్లు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు సరిగ్గా పనిచేసి, నివేదికలను ఎప్పకప్పుడు పంపించాలన్నారు. సమావేశంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రామకృష్ణ, డీఐఓ డాక్టర్ వెంకటరమణ, పీవోడీటీ డాక్టర్ సరస్వతీదేవి, మలేరియా అధికారి డేవిడ్‌రాజు, డీపీఓ విజయరాజు, డెమో ఎర్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిలిన మైనింగ్ అధికారులు

మంత్రాలయం: నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం, మంత్రాలయం మండలాల్లో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలకు సంబంధించి మంగళవారం సాక్షి దినపత్రికల్లో 'ఎర్ర మట్టి తినమరిగి' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. అసిస్టెంట్ జియాలజీస్ట్ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో బుధవారం మంత్రాలయం, చెట్నేహళ్లి గ్రామ పరిసరాల్లో అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. సూగూరు వంక నుంచి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను నిలిపి విచారించి వదిలేశారు. కార్యక్రమంలో ఆఫీజ్, సురేష్, ప్రభుదాసు, మంత్రాలయం గ్రామ రెవెన్యూ అధికారి జనార్దన్‌రావు తదితరులు ఉన్నారు.

సాక్షి ఎఫెక్ట్..

జింక పిల్ల పోలీసులకు అప్పగింత



సి.బెళగల్: పలుకుదొడ్డి గ్రామ పరిధిలోని పొలాలో వినోద్, వెంకటేష్ అను విద్యార్థులకు జింకపిల్ల దొరికింది. సి.బెళగల్‌కు చెందిన ఈ విద్యార్థులు మంగళవారం సాయంత్రం పొలాలు చూసేందుకు వెళ్లారు. అక్కడ జింక పిల్లను కుక్కలు తరుముతుండటాన్ని గమనించారు. వెంటనే వాటి నుంచి జింకపిల్లను రక్షించి ఇంటికి తీసుకెళ్లి సపర్యలు చేశారు. ఇరుగు పొరుగు వారి సూచన మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కెళ్లి ఆ జింకపిల్లను అప్పగించారు. దీన్ని అటవీశాఖ అధికారులకు అందజేస్తామని ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

రేపు మూత్రపిండాల జబ్బులపై సదస్సు

కర్నూలు(హాస్పిటల్): మూత్రపిండాల వ్యాధులపై సెప్టెంబర్ ఒకటో తేదీన సీఎంఈ (కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్) నిర్వహించనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కర్నూలు కార్యదర్శి డాక్టర్ సి. మల్లికార్జున బుధవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక బుధవారపేటలోని సస్యప్రైడ్‌లో రాత్రి 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా ఐఎంఏ జాతీయ నాయకులు డాక్టర్ అప్పారావు, గౌరవ అతిథిగా డాక్టర్ డీఎస్ వెంకటసుబ్బారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

పునరావృతమైతే ఇంటికే

- హెచ్చరించిన ఆర్‌ఎంఎస్‌ఏ రాష్ట్ర పరిశీలకురాలు హేమారాణి
- ఏపీ మోడల్ స్కూలు తనిఖీ



మాట్లాడుతున్న ఆర్‌ఎంఎస్‌ఏ రాష్ట్ర పరిశీలకురాలు హేమారాణి

పాములపాడు : హాజరుపట్టిక నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగితే సస్పెండ్ చేస్తానని ఆర్‌ఎంఎస్‌ఏ రాష్ట్ర పరిశీలకురాలు హేమారాణి హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏపీ ఆదర్శపాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన హాజరుపట్టిక, అకౌంట్స్ రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరుపట్టిక నిర్వహన పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తూ అసంపూర్తిగా ఉంచడాన్ని ఆమె గుర్తించారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వేంపెంట, లింగాల, పాములపాడు ఉన్నత పాఠశాలల నుంచి ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులచే అన్ని సబ్జెక్టులపై ఇన్‌స్పెక్షన్ చేశారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడుతూ లోటు పాట్లు సర్దుకోవాలని సూచించారు. విద్యార్థుల ఫలితాల గురించి ఆరా తీశారు. పూర్తి నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు. ఆమె వెంట ఆర్‌ఎంఎస్‌ఏ డిప్యూటీ డీఈఓ రాజకుమారి, ఎంఈఓ బాలాజీనాయక్, వేంపెంట హెచ్‌ఎం శాలిసాహెబ్, ప్రిన్సిపాల్ ఈరన్నరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలతోనే నంద్యాల గెలుపు

- టీడీపీ అవినీతి సొమ్మును విచ్చలవిడిగా పంపిణీ చేసింది
- సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని బెదిరించారు
- వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులపై దాడులకు దిగారు
- దమ్ముంటే ఫిరాయించిన 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి
- నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య సవాల్

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు):

నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటర్లను ప్రలోభాలు గురిచేయడం, మభ్య పెట్టడంతోనే భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారని వైఎస్‌ఆర్‌సీపీ నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య పేర్కొన్నారు. బుధవారం బిర్లా కంపౌండ్‌లోని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీవై రామయ్య, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మధుసూధన్‌లతో కలసి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడేళ్ల తన పాలనలో మూడున్నర లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని, అందులో రూ.200 కోట్లను నంద్యాలలో విచ్చలవిడిగా పంపిణీ చేశారన్నారు. ఒక్కో ఓటుకు రూ.5 వేలు ఇవ్వడంతోపాటు రోజుకు ఒక్కో వార్డులో ఐదు లక్షలు, ఒక్కో గ్రామంలో పది లక్షల రూపాయలు వెచ్చించారన్నారు. అయినప్పటికీ ప్రజలెవరూ టీడీపీ వైపు వెళ్లకపోవడంతో స్వయనా సీఎం చంద్రబాబునాయుడుతో సహా కేబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు బెదిరింపులకు దిగారన్నారు. సర్వే పేరుతో బృందాలను దింపి నేరుగా ఓటర్లను తెలుగుదేశానికి ఓటు వేయాలని, లేదంటే రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా, లోన్లు రద్దు చేస్తామని భయపెట్టారన్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో వారు తెలుగుదేశానికి ఓటు వేయాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల్లో టీడీపీ నాయకులు దౌర్జన్యాలు, దోపిడీలకు పాల్పడినా తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు. 70 వేల మంది ఓటర్ల విశ్వాసాన్ని పొందామన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య, చిత్రంలో బీవై రామయ్య


దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

నంద్యాల గెలుపును టీడీపీ నాయకులు బలుపు అనుకుంటున్నారని, అది ఎప్పటికీ వాపేనని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య అన్నారు. అంత దమ్ముంటే ఫిరాయించిన మిగతా 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. నంద్యాలలో ఓటర్లను భయ పెట్టడంతోనే టీడీపీ గెలిచిందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగే ఉంటే తమ పార్టీ తప్పక గెలిచేదన్నారు. వచ్చే ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సమరోత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

బ్యూటీపార్లర్లు

ఉషా బ్యూటీపార్లర్, గణేష్ నగర్	9701593014
మణికంఠ జెంట్స్ బ్యూటీ పార్లర్	9642694670
మినాస్ బ్యూటీపార్లర్, అబ్దుల్లాఖాన్ఎస్టేట్	9394880774
అప్సర బ్యూటీ క్లినిక్, ఠాగూర్ నగర్	250148
బెంగళూర్ బ్యూటీపార్లర్,	9441020327
బన్ని బ్యూటీ పార్లర్,	257561
ధరణి బ్యూటీపార్లర్, ఎన్.ఆర్.పేట	222191
డయానాస్ బ్యూటీ కేర్, గాయత్రి ఎస్టేట్స్	230095
సౌందర్య బ్యూటీ క్లినిక్,	223072, 228575.
వనిత హెర్బల్ బ్యూటీ క్లినిక్, గాంధీనగర్	221047
రేష్మా హెర్బల్ బ్యూటీ పార్లర్	250828
సాయి ప్రియాంక బ్యూటీ క్లీనిక్	9394546588
సాయిశ్రీ బ్యూటీపార్లర్, గాయత్రీ ఎస్టేట్	231151
దివ్యాస్ బ్యూటీ పార్లర్, గిప్సన్ కాలనీ	9494555521
శ్రీప్రియ హెర్బల్ బ్యూటీ పార్లర్, సి-క్యాంప్	9391042064
శ్రీనిధి బ్యూటీ పార్లర్, ఎస్వీ కాంప్లెక్స్	9849200356
శ్రీమెజెస్టిక్ జెంట్స్ బ్యూటీపార్లర్, ఎస్వీకాంప్లెక్స్,	9866387381

ఈవ్స్ లేడీస్ బ్యూటీ పార్లర్ (A/c), షాప్ నంబర్.12, జక్కం కాంప్లెక్స్, నంద్యాల రోడ్డు, కర్నూలు. సెల్ : 9908738801

జిమ్ సెంటర్లు

నేటి మహిళ (మహిళలకు మాత్రమే), సెంట్రల్ ప్లాజా, కర్నూలు 9949044134
యూనిక్ జిమ్ సెంటర్, 9948658658
మాధవీ నగర్, నరసింగరావు పేట, కర్నూలు.
కర్నూలు స్టేడియం, జిమ్ సెంటర్, 225419

యోగా కేంద్రాలు

శ్రీ వాల్మీకి యోగా శిక్షణ కేంద్రం, మున్సిపల్ హై స్కూల్, కంట్రోల్ రూం దగ్గర, కర్నూలు. 9949125990
శ్రీ పతంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం, శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం, కర్నూలు. 9985489496
ఉచిత యోగా శిక్షణా కేంద్రం, కెమిస్ట్రీ భవన్, జయశ్రీ హోటల్ ప్రక్కన, కర్నూలు 9885195424
ఉచిత యోగా కేంద్రం, కర్నూలు స్టేడియం 225419
శ్రీ బాలాజి నేచురోపతి క్లినిక్, డా. సి. జయప్రకాశ్‌రెడ్డి, అశోక్‌నగర్, కర్నూలు. 254005
పతంజలి యోగా ఉచిత శిక్షణా కేంద్రం పెద్దమార్కెట్ దగ్గర, కర్నూలు 9346204472
ఆర్షా విద్యా కేంద్రం, నెహ్రూ నగర్, కర్నూలు 253661
పతంజలి యోగా శిక్షణ కేంద్రం, (నియర్) ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ,94402 91641,91777 07095.ఐశ్వర్య అపార్ట్‌మెంట్స్, నెహ్రూ నగర్, కర్నూలు 9440290182.

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్ఛేంజ్	252198
కలెక్టరేట్ ఎక్ఛేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్ఛేంజ్	232198
బి-క్యాంప్ ఎక్ఛేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్ఛేంజ్	242198
ఎస్‌ఏపీ క్యాంపు ఎక్ఛేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీసు	100
అంబులెన్స్	108
అగ్నిమాపకం	101
నేర నిరోధక విభాగం	1090
ట్రాఫిక్ సహాయం	1073
విద్యుత్ ఫిర్యాదులు	155333
ఆరోగ్య సమాచారం	104
ఫ్రీ సర్వీస్ (ఆరోగ్యం)	102

బ్లడ్ బ్యాంకులు

ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్ 255423	
రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్	255347
'విశ్వభారతి' బ్లడ్ బ్యాంక్	229294
ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్	223131

24 గం. మెడికల్ షాపులు

గౌరిగోపాల్	255499
సాయి గణేష్ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255513
సాయి ఫార్మసి (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255065
అపోలో బుధవారపేట	279735
అపోలో గాంధీ నగర్	278968
అపోలో వన్‌టౌన్	243001
ఆర్‌కె మెడికల్ హాల్(కర్నూలు హార్ట్ అండ్ బ్రైన్ సెంటర్)	255966
శ్రీ గాయత్రి మెడికల్స్, శ్రీనివాస టాకీస్ పక్కన	9885906664

జిల్లా పోలీసు సమాచారం

కర్నూలు రేంజ్ డిఐజి	9440627214
ఎస్పీ కార్యాలయం	225700
ఎ.ఎస్.పి	9440795501
కర్నూలు డిఎస్‌పి	9440795511
కంట్రోల్ రూం	100, 221001
కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్	220093
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	246100
వన్ టౌన్ పోలీస్ స్టేషన్	240012
టు టౌన్ పోలీస్ స్టేషన్	220189
3వ పట్టణ పోలీస్ స్టేషన్	277187
4వ పట్టణ పోలీస్‌స్టేషన్	259462
నేర పరిశోధనా కేంద్రం (సిసిఎస్)	220033
ఉలిందకొండ పోలీస్ స్టేషన్	237133

విద్యుత్ సమాచారం

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి-క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(జిల్లా పరిషత్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(గురువారం) ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీ రోగులకు చికిత్స చేస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంటు ప్రొఫెసర్లు, పీజీవైద్యులు రోగులకుసేవలు అందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	రాజశేఖర్
14	జనరల్ సర్జరీ	జిలాని
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రమాదేవి
27	చెవి, ముక్కు,గొంతు(ఈఎన్‌టీ)	భానుమూర్తి
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాధులు)	రఘునందన్
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	గౌతమి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరాలజీ	శ్రీనివాసులు
24	ప్లాస్టిక్ సర్జరీ	మంజులాబాయి
26	గ్యాస్ట్రో ఎంట్రాలజీ	బి.శంకరశర్మ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ.2715	రూ.4389
ఆముదం	రూ.4252	రూ.4252
ఉల్లి	రూ.960	రూ.2000
కందులు	రూ.2852	రూ. 3442

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
పత్తి	రూ.3638	రూ.5655
వేరుశనగ	రూ.2616	రూ.5039
ఆముదాలు	రూ.4239	రూ.4239

ఆదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699, ఫోన్: 08512-252620



తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాం.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాం
గురువారం ప్రత్యేక సేవ: తిరుప్పావడ

బంగారం ధరలు

కర్నూలు(అగ్రికల్చర్): బంగారం, వెండి ధరలు బుధవారం ఈ విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.30,800గా ఉంది. 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం 10 గ్రాముల ధర రూ.28,390గా ఉంది. వెండి 10 గ్రాముల ధర రూ.420లుగా, కిలో ధర రూ.41,000గా ఉన్నట్లు జ్యువెలరీ వ్యాపార వర్గాలు తెలిపాయి.

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కఛ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

కర్నూలు వాతావరణం

గరిష్టం కనిష్టం
34.6°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

మన కర్నూలు

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099



అంగన్‌వాడీ టీచర్‌పై ఫిర్యాదు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : కర్నూలు నగరంలోని శ్రీరామనగర్ 5వ సెక్టార్ అంగన్‌వాడీ టీచర్ శ్యామలాదేవి, ఆమె కుటుంబ సభ్యుల ఆగడాలను అడ్డుకోవాలని బుధవారం కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ ఎ.సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 27వతేదీ అంగన్‌వాడీ కేంద్రానికి ఎదురుగా ఉన్న ఇంటిలో నివాసం ఉన్న పరశురాముడుపై ఆమె కొడుకు అశోక్ బండరాయితో మొదడంతో తీవ్ర రక్త గాయాలు అయినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కల్లూరు (రూరల్): విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎన్.నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.ప్రభాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఏ.చిన్నరహిమాన్, బి.నరసింహులు డిమాండ్ చేశారు. వీకర్‌సెక్షన్ కాలనీలో నివాసం ఉంటూ విద్యుదాఘాతంతోమృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు నాగరాజు మృతదేహానికి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ఏపీలో ప్రభుత్వ యునాని డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యునాని డాక్టర్స్ అసోసియేషన్ (అపుడా) ప్రతినిధులు కోరారు. బుధవారం కర్నూలుకు వచ్చిన ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని కలిసి వారు సమస్యలను వివరించారు. అసోసియేషన్ సభ్యులు, వైద్యులు నవీన్, యూనుస్‌బాషా, ఆసిఫ్‌ఖాన్, జిలానీబాష, మనవ్వర్, గౌస్‌జిలానీ పాల్గొన్నారు.

ఉర్దూ వర్సిటీకి భవనాలు నిర్మించాలి

ఉర్దూ యూనివర్సిటీకి సొంత భవనాలు నిర్మించాలని రాయలసీమ యూత్ ఫౌండేషన్ (ఆర్‌వైఎఫ్) నాయకులు ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షోయబుద్దీన్ ఖాద్రి మాట్లాడుతూ యూనివర్సిటీ బోర్డును ఉర్దూ భాషలో పెట్టాలన్నారు.

కోడ్ ముగిసినా..తొలగని ముసుగు!



రాజ్‌విహార్ సర్కిల్ వద్ద కప్పేసిన ఇందిరా గాంధీ విగ్రహం

నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్ సోమవారంతో ముగిసింది. ఈ మేరకు జిల్లా అధికారులకు ఎన్నికల సంఘం నుంచి సర్క్యులర్ కూడా వచ్చింది. అయితే ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగరంలోని దివంగత రాజకీయ నాయకుల విగ్రహాలకు వేసిన ముసుగులు బుధవారం సాయంత్రానికి కూడా తొలగించలేదు.

- కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు)



ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట ముసుగు తొలగించని వైఎస్‌ఆర్ విగ్రహం



పెద్దాసుపత్రి ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహం ఇలా..

ఎస్టేట్ ఆఫీసర్ పైసా వసూల్

- రైతుబజార్ నిర్వహణ పేరుతో దోపిడీ
- కొత్తపేట రైతు బజార్ ఎదుట రైతులు ధర్నా



కొత్తపేట రైతు బజార్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రైతులు, మహిళలు

కర్నూలు (వైఎస్‌ఆర్ సర్కిల్): పండించిన కూరగాయలకు గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతున్నారని వారి కోసం ప్రభుత్వం రైతు బజార్‌లు ఏర్పాటు చేసింది. ఇక్కడ రైతులే వారి పండించిన పంటను తెచ్చుకొని విక్రయించుకుంటారు. అయితే, కొత్తపేట రైతుబజార్ ఎస్టేట్ అధికారిణి తమ నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని.. ప్రశ్నిస్తే తనపై ఉన్నతాధికారే వసూలు చేయమన్నారని చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. సదరు అధికారిణి వేధింపులు తాళలేక బుధవారం ఉదయం రైతు బజార్ ఎదుట వారు ధర్నా చేపట్టారు. రైతు బజార్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నెలకు రూ.300 చొప్పున చెల్లించాలని ఎస్టేట్ ఆఫీసర్ చెబుతున్నారని బాధితులు దాసు, నడిపెన్న, బజారమ్మ, చిన్నమద్దిలేటి తెలిపారు. మార్చి నెలలో రూ.300వరకు చెల్లించామని, ఇప్పుడు మరో రూ.900 చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. స్వాతంత్ర్య వేడుకల ఖర్చు నిమిత్తం ప్రతి దుకాణం నుంచి రూ.600వరకు సదరు అధికారిణికి ముట్టజెప్పామని ఆరోపించారు. ఇప్పటికైనా జేసీ, మార్కెటింగ్‌శాఖాధికారులు స్పందించి ఎస్టేట్ అధికారిని పై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతులందరూ తమ దుకాణాలకు తాళాలు వేసి జేసీకి ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఈ ఆందోళనలో రైతులు రాజేశ్వరి, మహేశ్వరమ్మ, మద్దిలేటి, సువర్ణమ్మ, లక్ష్మీదేవి, సంజమ్మ, సుభాన్, శ్రీను, చిన్నమ్మ, రవికుమార్, పద్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం అవసరం



మాట్లాడుతున్న రాజశేఖర్

కర్నూలు(హాస్పిటల్): నేటి యువత చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసమూ పెంచుకుంటేనే ఉద్యోగాల పోటీ లో విజయం సాధిస్తారని ఫస్ట్‌స్టెప్ సంస్థ అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్ చెప్పారు. బుధవారం స్థానిక భాగ్యనగర్‌లోని ఫస్ట్ స్టెప్ కార్యాలయంలో నగరంలోని నిరుద్యోగ యువతకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కల్పన సంస్థలు సాఫ్ట్‌స్కిల్స్, అభ్యర్థి వ్యక్తిత్వం అనే అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. తమ సంస్థ నిర్వహించే జాబ్‌మేళాలలో ఈ అంశాలను గుర్తించి యువతకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.

మతసామరస్యానికి ప్రతీక నగరం

– వైఎస్‌ఆర్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త హఫీజ్‌ఖాన్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కర్నూలు నగరం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హఫీజ్‌ఖాన్ పేర్కొన్నారు. నగర రెండో వార్డు మధ్వ వీధిలో ప్రతిష్ఠించిన వినాయక మండపంలో భక్త బృందం వారు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హఫీజ్ ఖాన్ అతిథిగా హాజరై భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు మోహన్, కిరణ్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు చెరకుచెర్ల రఘురామయ్య, మాలిక్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు అన్నం వడ్డిస్తున్న హఫీజ్ ఖాన్

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కృషి

- 'ప్రగతి మహిళా' పొదుపు సంఘం సీఈఓ షకీల



మాట్లాడుతున్న సీఈఓ షకీల

కర్నూలు సీక్యాంప్ : మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం కృషి చేస్తోందని సీఈఓ షకీల అన్నారు. బుధవారం నగరంలోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ సంస్థలో ఖాతాదారులుగా ఉన్న ప్రతీ మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ ముందున్న కర్తవ్యమన్నారు. సంస్థను బదనాం చేయడం కోసం కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళా సంఘాల సమాఖ్య పేరుతో తమ కార్యాలయంపై దాడులకు దిగుతున్నారని, వారిపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 31న ఖాతాదారులతో నిర్వహించ తలపెట్టిన సమావేశం వాయిదా వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం న్యాయసలహాదారు సాత్రిసుబ్బయ్య, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు అలిగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

5న జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

కర్నూలు(హాస్పిటల్): 'స్వచ్ఛ సంకల్ప సే స్వచ్ఛ సిద్ధి' కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 5వ తేదీన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు నెహ్రూయువ కేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ టి. నరసింహులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'శుభ్రత కోసం నేను ఏమి చేయగలను' అనే అంశంపై మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్‌భాషల్లో వ్యాస రచన పోటీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 15 నుంచి 29 సంవత్సరాలలోపు యువత ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంపొందిన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు, అలాగే రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు అర్హత పొందుతారని పేర్కొన్నారు. వివరాలకు 08518–220831 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ఏపీఎంఐపీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(అగ్రికల్చర్): ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం (ఏపీఎంఐపీ)లో ఖాళీగా ఉన్న ఒక మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్, ఒక జిల్లా కో ఆర్డినేటర్ పోస్టులతోపాటు నాలుగు ఎంఐఏఓ పోస్టులను అవుట్ సోర్సింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. అర్హులయిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంఐ ఇంజినీర్ పోస్టును ఎస్సీ మహిళకు, జిల్లా కో ఆర్డినేటర్ పోస్టును ఓసీ మహిళకు, ఎంఐఏఓ పోస్టులు 4 ఉండగా అంగవైకల్యం (వినికిడిలోపం) వారికి1, బీసీ–ఇ జనరల్1, బీసీ–ఏ మహిళ1, ఎస్సీ మహిళకు 1 ప్రకారం కేటాయించినట్లు తెలిపారు. 2017 జూలై 1 నాటికి 18 ఏళ్లు నిండి 40 ఏళ్లలోపు వారు అర్హులని, అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు వయో పరిమితి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుతోపాటు పూర్తి వివరాలు www.kurnool.ap.gov.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. దరఖాస్తులకు విద్యార్హత ధ్రువపత్రాలు జతచేసి కలెక్టరేట్‌లోని ఎస్‌బీఐ ట్రెజరీ బ్రాంచి పక్కనున్న తమ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు.

వేతన ఒప్పంద చట్టాలు అమలు చేయాలి

- బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చైతన్య



సమావేశంలో మాట్లాడుతున్న చైతన్య

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : బీడీ కార్మికులకు వేతన ఒప్పంద చట్టాలను అమలు పరచడంలో కార్మిక శాఖ పూర్తిగా విఫలమైందని ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చైతన్య విమర్శించారు. బుధవారం కర్నూలులోని సుంకన్న శ్రామిక భవన్‌లో బీడీ వర్కర్ల జిల్లా యూనియన్ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన చైతన్య మాట్లాడుతూ గతంలో కార్మికులు, లేబర్ అధికారుల సమక్షంలో 1000 బీడీలకు రూ.155 చెల్లించాలని ఒప్పందం కుదిరిందన్నారు. అయితే ఎక్కడా రూ.120కు మించి ఇవ్వడంలేదన్నారు. ఈ విషయం కార్మికశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కలుగజేసుకొని కనీస వేతనాలు ఇప్పించకపోతే ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు ఇక్బాల్ హుస్సేన్, రాముడు, అబ్దుల్‌దేశాయ్, మసుంబాషా, రవికుమార్ పాల్గొన్నారు.

కనిపించని కష్టాలు!

- చేతిగీతలు మాసి..మసక బారిన బతుకులు
- రేషన్, పింఛన్లు అందక అవస్థలు
- అత్యంత దారుణంగా వృద్ధుల పరిస్థితి
- ఏడాదిగా తల్లడిల్లుతున్న వైనం
- ఈ ప'రేషన్' తప్పదా?



వేలి ముద్రలు పడక రేషన్, పింఛన్ అందని వృద్ధులు

తుగ్గలి :

తుగ్గలి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది వృద్ధులు వేలి ముద్రలు పడక పింఛన్, రేషన్ సరుకులకు దూరమవుతున్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా పింఛన్లు, రేషన్ సరుకులు అందిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలంలో రెండు నెలలుగా దాదాపు 460 మంది దాకా లబ్ధిదారులకు పింఛన్లు అందలేదు. ఏడాదిగా రేషన్ సరుకులు అందక వృద్ధులు అత్యంత దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వేలిముద్రలు సరి పోలని వారికి పంపిణీ దారుల వేలి ముద్రల ద్వారా ఇచ్చేవారు. అయితే ఇటీవల వేలిముద్రలు పడని వారు ఎంతమంది ఉన్నా రెండు శాతం మించి పంపిణీ చేయరాదని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో పంపిణీ దారులు ఆ ప్రకారమే పింఛన్లు ఇవ్వాల్సి వస్తోంది.

460 మందికి అందని పింఛన్లు..

రెండు నెలల క్రితం వేలి ముద్రలు పడని 940 మందికి పంపిణీదారులే వేలి ముద్రలు వేసి పింఛన్లు ఇచ్చారు. ఆ తరువాత నెలలో 480 మందికి మాత్రమే పంపిణీ చేశారు. దీంతో 460 మంది పింఛన్ తీసుకునేందుకు నోచుకోలేక పోయారు. అలాగే బొల్లవానిపల్లి, శభాష్‌పురం పంచాయతీతోపాటు, పలుగ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యతో పింఛన్ల పంపిణీకి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కిలోమీటర్ల దూరం వెళ్లి ఎత్తైన ప్రదేశంలో నెట్‌వర్క్ వస్తే పింఛన్లు పంపిణీ చేయాల్సి వస్తోందని పంపిణీదారులు చెబుతున్నారు.

ఏడాదిగా అందని రేషన్..

వేలిముద్రలు పడని కార్డు దారులకు ఏడాదిగా రేషన్ సరకులు అందడం లేదు. దీంతో కుటుంబాలు గడవక పేద లబ్ధిదారులు ఆకలితో అలమటిస్తున్నారు. సమస్య పరిష్కరించాలని పలు మార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పేదలు కన్నీరు పెడుతున్నారు.

పింఛన్లు అందేలా చూస్తాం

వేలిముద్రలు పడని వారు ఆధార్ కేంద్రాలకు వెళ్లి మరోసారి ఎన్‌రోల్ చేయించుకోవాలి. అప్పుడు కూడా వేలి ముద్రలు పడకపోతే ఐరిస్ ద్వారా పింఛన్లు అందిస్తాం. అదికూడా కాని పక్షంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయంగా పింఛన్లు అందేలా చూస్తాం.

– రాజేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ, తుగ్గలి

రేషన్ లేదు, పింఛన్ లేదు



మాకు సెంటు భూమి లేదు. వయసు మీదపడి ఏ పనీ చేసుకోలేక పోతున్నాం. భార్యభర్తలం ఇద్దరమే కొట్టంలో బతుకుతున్నాం. వేలిముద్రలు పడడం లేదని 13 నెలలుగా బియ్యం వేయడం లేదు. రెండు నెలలుగా పింఛన్ ఇస్తలేరు. అంగట్లో బియ్యం కొంటున్నాం. నడిచే శక్తి లేకున్నా నానాతంటాలు పడి కార్యాయల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టంచుకోవడం లేదు. బియ్యం, పింఛన్ అందకపోతే ఎలా బతకాలి.

– షేక్‌కాశీంసాహెబ్, ఉసేన్‌బీ దంపతులు, ఉసేనాపురం

రెండు నెలలుగా పింఛన్ రాలేదు



గతంలో నెలనెలా పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు వేలి ముద్రలు పడలేదంటూ పింఛన్ ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారు. రెండు నెలలుగా పింఛన్ రాక ఇబ్బంది పడుతున్నా. అధికారుల చుట్టూ తిరగలేక పోతున్నా. సారోళ్లు కనికరించి నెలనెలా పింఛన్ అందేలా చూడాలి.

– ఫాతీమాబీ, ఉసేనాపురం

కేంద్రీకృత వంటశాలలు వద్దు

- ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి
- కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కర్నూలు(న్యూసిటీ) : మధ్యాహ్న భోజన పథకంలో కేంద్రీకృత వంటశాలలను ప్రవేశపెట్టొద్దని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బాలన్న అధ్యక్షతను మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రీకృత వంటశాలలను ప్రవేశపెట్టటం వలన 80 వేల మంది మహిళా కార్మికులు ఉపాధిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రీకృత వంటశాలలను రద్దు చేయాలని శాసనమండలిలో చర్చించి ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పె నిర్ణయాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో అతితక్కువ వేతనం నెలకు రూ. 1000తో గత 15 సంవత్సారాలుగా వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. సకాలంలో బిల్లులు రాక వడ్డీలకు తెచ్చి విద్యార్థులకు భోజనం వండిపెడుతున్నారని తెలిపారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. సత్తార్ మాట్లాడుతూ కార్మికులకు ఇతర రాష్ట్రాలలో నెలకు రూ. 6వేలు ఇస్తున్నారని, ఇక్కడ కనీస వేతనం నెలకు రూ. 18 వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం, రమేష్, రాఘురామమూర్తి, బాలవెంకట్, రహిమాన్, ప్రభాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ. 6,500 చేయాలి

- ఈపీఎఫ్ఓ ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ల ధర్నా



బ్యానర్ ప్రదర్శిస్తున్న ఆర్టీసీ, ఇతర కార్పొరేషన్ల రిటైర్డు ఉద్యోగులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ఈపీఎఫ్ఓ పరిధిలోకి వచ్చే రిటైర్డు ఉద్యోగుల కనీస పెన్షన్ రూ. 6,500 చెల్లించాలని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హరిసర్వోత్తమ రెడ్డి (ఏపీ డైరీ), ఎస్.ఎస్.రావు(ఆర్టీసీ) ప్రభుత్వాన్ని కోరారు. ఏపీ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీఎస్ఆర్టీసీ వంటి ఈపీఎఫ్ఓ పరిధిలోకి వచ్చే రిటైర్డు ఉద్యోగులకు వెయ్యి రూపాయల కనీస వేతనం చెల్లించడం అన్యాయమన్నారు. బుధవారం వారు కర్నూలులోని అశోక్‌నగర్‌లోని భవిష్య నిధి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు కరవు భత్యం కల్పించి, అన్ని సదుపాయాలను పునరుద్ధరించాలని కోరారు. నిర్దిష్ట సమయంలో అమ్ముకున్న పింఛన్‌ను పునరుద్ధరించాలని, ప్రతి పెన్షనర్‌కు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండేళ్ల వెయిటేజ్ చెల్లించాలని, మెడికల్ ఫెసిలిటీతోపాటు హెల్త్‌కార్డులు జారీ చేయాలని కోరారు. అనంతరం పీఎఫ్ కార్యాలయ అధికారి వెంకటసుబ్బయ్యకు కేంద్ర కార్మిక మంత్రి పేరిట ఉన్న వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ పి.చంద్రశేఖర్ (ఆర్టీసీ), రిటైర్డు డిపోమేనేజర్ గద్వాల ఈరన్న (ఆర్టీసీ) తదితరులు పాల్గొన్నారు. ఏఐబీడీపీఏ జిల్లా కార్యదర్శి ఎం.యాకోబ్ (బీఎస్ఎన్ఎల్), సహాయ కార్యదర్శి పి.మద్దులేటి (బీఎస్ఎన్ఎల్) తదితరులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు.

కాటేసిన కరెంట్

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఓ విద్యుత్ స్తంభం కూలి పొలంలో తీగలు అడ్డంగా పడ్డాయి. దీనిపై రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా వారు వాటిని సరిచేయడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో ఓ రైతు కూలీలతో కలసి విద్యుత్ తీగలను తొలగిస్తుండగా ప్రమాదం జరిగింది.


మృతికి కారణమైన విద్యుత్ తీగ


పొలంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం


రైతు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

విద్యుదాఘాతంతో కౌలురైతు మృతి

- మరో ఇద్దరు కూలీలకు గాయాలు
- పరిస్థితి విషమం
- అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటున్న రైతులు


తీవ్రంగా గాయపడిన ఏసన్న


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంజీవ

చాగలమర్రి : చిన్నబోధనంలో విద్యుదాఘాతంతో ఓ కౌలు రైతు మృతి చెందాడు. మరో ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. పెద్దబోధనం గ్రామానికి చెందిన రైతు నారాయణ((35) అదే గ్రామానికి చెందిన పద్మనాభశెట్టి అనే రైతు వద్ద 10 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసేవాడు. బుధవారం ఉదయం పెద్దబోధనం గ్రామానికి చెందిన కూలీలు ఏసన్న, చాకలి సంజీవతో కలసి చిన్నబోధనంలోని కౌలు పొలంలో సేద్యపు పనులు చేసేందుకు వెళ్లారు. అయితే పొలంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులు వాటిని చుట్ట చేసి పక్కన పెట్టేందుకు యత్నించారు. ఈక్రమంలో విద్యుత్ స్తంభంపై ఉన్న మరోలైన్‌కు వీరు పట్టుకున్న తీగ తగిలింది. ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో కౌలు రైతు నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఏసన్న, చాకలి సంజీవలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని పక్క పొలంలోని రైతులు 108 కు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించారు. సంజీవ పరిస్థితి విషమించడంతో కర్నూలుకు తరలించారు. కౌలు రైతు నారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యమే కారణం..

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. పది రోజుల కిందట వర్షాలకు విద్యుత్ స్తంభం నేలకొరగడంతో విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చామని, కేవలం ఒక విద్యుత్‌లైన్‌ను తొలగించారని, స్తంభాన్ని పునరుద్ధరించడంగాని, పొలాల్లో అడ్డంగా పడి ఉన్న విద్యుత్ తీగలను తొలగించడం గాని చేయలేదన్నారు. దీంతో రైతు పంట సాగుకు అడ్డుగా ఉండడంతో వాటిని తొలగించే క్రమంలో ప్రమాదానికి గురయ్యాడని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అదనపు కట్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

కర్నూలు(లీగల్) : అదనపు కట్నం కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10,500 జరిమానా, అత్తకు ఏడాది జైలు, రూ.3500 జరిమానా విధిస్తూ కర్నూలు ప్రత్యేక సంచార న్యాయస్థానం బుధవారం తీర్పు చెప్పింది. వివరాలిలా ఉన్నాయి.. 2014 నవంబర్ 15న నగరంలోని నంద్యాల గేట్‌లో ఉండే ఎన్.పద్మజ నంద్యాలలోని నూనెపల్లెకు చెందిన కె.గురురాఘవేంద్ర ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. ఇందుకు రాఘవేంద్ర తల్లి సుభద్రమ్మ అంగీకరించకపోవడంతో పెద్దలు పంచాయితీ చేసి రూ.3 లక్షల నగదు, రెండు తులాల బంగారం ఇచ్చేలా రాజీ కుదిర్చారు. అయితే కొన్నాళ్లకే అదనపు కట్నం తేవాలంటూ పద్మజను వేధించడం ప్రారంభించారు. ఈక్రమంలో బలవంతంగా అబార్షన్ కూడా చేయించారు. వరకట్నం తిరిగి ఇస్తామని, విడాకులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో బాధితురాలు కర్నూలు మహిళా పోలీసులను ఆశ్రయించింది. ఈమేరకు పోలీసులు 2015 అక్టోబర్ 28న రాఘవేంద్ర, సుభద్రమ్మలపై కేసు నమోదు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. విచారణలో వారిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఎం.బాబు పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ కృష్ణారెడ్డి వాదించారు.

వ్యక్తి ఆత్మహత్య

దేవనకొండ : నేలతలమరిలో ఓ వ్యక్తి కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నాగన్న(35) కొంతకాలం నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఫలితం లేకపోయింది. తీవ్ర మనస్తాపానికి గురై బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ గంగయ్యయాదవ్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం.

డెంగీ లక్షణాలతో బాలుడి మృతి


తులసీనాథ్ నాయుడు(ఫైల్)


బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

పగిడ్యాల : తూర్పు వనుములపాడు గ్రామంలో బుధవారం ఓ బాలుడు డెంగీ లక్షణాలతో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులునాయుడు భార్య రాధమ్మ ఆలూరులోని ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తోంది. శ్రీనివాసులునాయుడు కూడా కర్నూలులో ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూ ఆలూరులో స్థిరపడ్డారు. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. కుమారుడు తులసీనాథ్‌నాయుడు(5) అకస్మాత్తుగా జ్వరం బారినపడి మంచం పట్టాడు. ఆలూరు, ఆదోనిలో వైద్యం చేయించినా ఫలితం లేకపోవడంతో కర్నూలులోని రెయిన్‌బో చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాలుడికి డెంగీ లక్షణాలున్నాయని చెప్పి 8 రోజుల పాటు చికిత్సనందించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. స్వగ్రామంలో బాలుడికి అంత్యక్రియలు నిర్వహించారు.

నవ వధువు ఆత్మహత్య


దస్తగిరమ్మ మృతదేహం

ఆదోని టౌన్ : పెళ్లయి మూడు నెలలు గడవక ముందే ఓ నవవధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదోనిలో చోటు చేసుకుంది. ఔట్‌పోస్టు కానిస్టేబుల్ చింతలయ్య వివరాల మేరకు.. ఆస్పరి మండలం జొహరాపురం గ్రామానికి చెందిన దస్తగిరమ్మ(23)కు అదే గ్రామానికి చెందిన మురళీతో మూడు నెలల క్రితం వివాహమైంది. మురళీ ఆదోనిలో ఓ ప్రయివేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఉద్యోగ నిమిత్తం ఆదోని పట్టణంలోని తిరుమలనగర్‌లో అద్దె ఇంటిలో నివాసముంటున్నారు. ఇద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదుగానీ బుధవారం రాత్రి దస్తగిరమ్మ ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. గమనించిన చుట్టుపక్కలవారు, కుటుంబ సభ్యులు వెంటనే ఆమె స్థానిక ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసుకొని ఆస్పరి పోలీసులకు సమాచారం అందిస్తామని ఔట్‌పోస్టు కానిస్టేబుల్ పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కర్నూలు యువకుడి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ శ్రీకాంత్

మార్కాపురం : పట్టణంలోని నాగులవరం రోడ్డు రాజ్యలక్ష్మి నగర్‌లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పట్టణ ఎస్‌ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. కర్నూలు జిల్లా గోస్పాడు మండలం గుంతనాల ఎస్సీ కాలనీలో నివాసం ఉండే ముండ్లపాటి వెంకట సుబ్బయ్య (27) నాలుగేళ్ల నుంచి మార్కాపురం పట్టణానికి వచ్చి దుస్తుల వ్యాపారం చేస్తూ రాజ్యలక్ష్మి నగర్‌లో ఆదిలక్ష్మి అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. మంగళవారం రాత్రి సమయంలో ఆకస్మికంగా తన ఇంట్లోనే వెంకట సుబ్బయ్య కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. ఆ వెంటనే ఆదిలక్ష్మి అక్కడి నుంచి పరారైంది. బుధవారం ఉదయం చుట్టుపక్కల వారు గమనించి వీఆర్వో గాలీబ్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ శ్రీకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

‘హౌసింగ్ ఫర్ ఆల్’కు రుణాలివ్వండి

- బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): హౌసింగ్ ఫర్ ఆల్ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. హౌసింగ్ ఫర్ ఆల్ కింద అఫిటడికో సంస్థ కర్నూలు జగన్నాథగట్టులో 100 ఎకరాలు, నంద్యాలలో 120 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణాలను చేపట్టనుందని, వీరికి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ ఏడాది ఎస్సీ కార్పొరేషన్ 7203, బీసీ కార్పొరేషన్ 5200, కాపు కార్పొరేషన్ 3000, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 2500 యూనిట్లతో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా 24 వేల యూనిట్లకు రుణాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. మండలాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను మూడు రోజుల్లో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, లేకపోతే సంబంధిత ఖాతా క్లోజ్ అవుతుందని, ఇందుకు బ్యాంకర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో పంట రుణాల లక్ష్యం రూ.3297 కోట్లు ఉండగా ఇప్పటి వరకు రూ.2624 కోట్లు పంపిణీ చేశారని తెలిపారు. లక్ష్యాన్ని మించి రుణాలు పంపిణీ చేయాలన్నారు. స్వయం సహాయ సంఘాలకు పెద్ద ఎత్తున లింకేజీ రుణాలు మంజూరు చేయాలన్నారు. జేఎల్‌జీ గ్రూపులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రుణాలు ఇచ్చి తోడ్పడాలని కోరారు. ఎల్‌డీఎం మోహన్, నాబార్డు డీడీఎం నగేష్ కుమార్, వివిధ బ్యాంకు అధికారులు, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ఈడీలు పాల్గొన్నారు.

అతిగా మద్యం సేవించి మాజీ సర్పంచ్ మృతి



మృతి చెందిన రామలింగప్ప, రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఆదోని టౌన్ : అతిగా మద్యం సేవించి శంకర్‌బండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయ రామలింగప్ప(58) మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఉదయం రామలింగప్ప అతిగా మద్యం సేవించడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యవర్గాలు తెలిపాయి. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు సమాచారాన్ని ఆస్పరి పోలీసులకు తెలియజేశామని ఔట్‌పోస్ట్ కానిస్టేబుల్ చింతలయ్య తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆస్పరి పోలీసులు పేర్కొన్నారు.


రామలింగేశ్వర నగర్‌లో వినాయకుని విగ్రహం వద్ద భజన చేస్తున్న భక్తులు


శ్రీనగర్‌కాలనీలో భారీ గణనాథుడు


మాధవనగర్‌లో పంజాబ్ కళాకారుల విన్యాసం

ఉండ్రాలయ్యా..దండాలయ్యా!


మాధవనగర్‌లో వినాయకుని విగ్రహం వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న భక్తులు

వినాయక చవితి సం
నగరంలో కొలువై ఉన్న గ
భక్తులు విశేష పూజలు నిర్వ
భాగంగా ఆరోరోజైన బుధ
నలు, ప్రార్థనలతో పూజించ
కొన్న వినాయకుని విగ్రహా
యించుకున్న మేరకు ప్రత్యే
హించారు. వెంకటరమణ
బస్తీ, మాధవనగర్, మద్దూర్
క్‌నగర్, బళ్లారిచౌరస్తా, రా
ప్రాంతాల్లో వెలసిన గణనా
నుంచి ప్రత్యేక కార్యక్రమాల

నందవరం.. నూతన రూపం



- పూర్తయిన పశ్చిమ గాలిగోపురం
- భక్తుల కోసం షెడ్ల ఏర్పాటు

బనగానపల్లె: నందవరం చౌడేశ్వరి దేవి ఆలయం కొత్త రూపు దిద్దుకుంటోంది. భక్తుల విరాళాలతో దినదినాభివృద్ధి చెందుతోంది. సంవత్సరానికి కోటిన్నర ఆదాయం లభించే ఈ ఆలయం దేవాదాయ శాఖలో ఏ గ్రేడ్ స్థానం సంపాదించుకుంది. ఆలయంలో సుమారు రూ.8కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఆలయానికి పడమటి భాగంలో రూ.90లక్షలతో నూతనంగా గాలిగోపురాన్ని నిర్మించారు. ఉత్తర, దక్షిణ భాగంలో గాలిగోపురాలు నిర్మాణంలో ఉన్నాయి. ఉత్తర భాగంలో గాలిగోపురం నిర్మాణానికి శాంతిరామ్ విద్యాసంస్థల అధినేత విరాళం అందించారు. ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ పరిచారు. భక్తుల కోసం షెడ్లు ఏర్పాటు చేశారు. మండపం నిర్మాణ పనులతోపాటు మరిన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణంలోనే భక్తుల వసతి సౌకర్యం కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించారు. భక్తుల నుంచి ఇంతవరకు సుమారు రూ.1.50కోట్ల విరాళాలు లభించాయి. దేవస్థానం నిధులు రూ.1.24కోట్ల , సర్వశ్రేయో నిధులు రూ.76 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

భక్తుల విరాళాలతో అభివృద్ధి

ఆలయం అభివృద్ధికి భక్తుల నుంచి భారీగా విరాళాలు అందుతున్నాయి. దేవాదాయ శాఖ నుంచి కూడా నిధులు మంజూరయ్యాయి. దక్షిణ భాగంలోని ఆలయ గాలిగోపురం నిర్మాణంలో ఉంది. దానిని పూర్తి చేయాలంటే దాతలు విరాళాలు అందజేయాలి.

– పి.వి. కుమార్‌రెడ్డి, ఆలయ చైర్మన్

మాస్టర్‌ప్లాన్ ఇలా..

చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. కళ్యాణ కట్ట, అన్నదానం షెడ్, గోశాల షెడ్, భక్తుల వసతి సౌకర్యం కోసం 50 గదుల నిర్మాణం గార్డెన్ ఏర్పాటు మాస్టర్‌ప్లాన్‌లో ఉన్నాయి. ప్రతిపాదనలు తయారు చేసి ఆమోదం కోసం పై అధికారులకు పంపినట్లు ఆలయ ఈఓ రామానుజన్ తెలిపారు.

ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం నుంచి ఏడు రోజులపాటు ఆలయంలో రాయబారాది, జ్యోతి, రథ, వసంతోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాల్లో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరువుతారు.


భక్తుల సౌకర్యం కోసం ఆలయ ప్రాంగణంలో నిర్మించిన రేకుల షెడ్


నూతనంగా నిర్మించిన పడమటి భాగం గాలిగోపురం


నిర్మాణంలో ఉన్న దక్షిణభాగం గాలిగోపురం



ఈ ఫొటోలో కనిపిస్తున్న నలుగురు బాలురుతో పాటు మరో పదిమంది దాక దాదాపు రెండు సంవత్సరాలుగా ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత చెప్పులు సేకరించుకుని పట్టణంలో విక్రయిస్తూ ఉంటారు. బస్టాండు వెనుక పూరి గుడిసెల్లో నివాసాలున్నప్పటికీ వీరిని బడికి పంపించేందుకు ఎవరూ ప్రయత్నించలేదు.

- పెరుగుతున్న బాలకార్మికులు
- అభాసుపాలవుతున్న విద్యాహక్కు చట్టం
- అమలుకాని ఆపరేషన్ ముష్కాన్
- చోద్యం చూస్తున్న అధికారులు

చిట్టి

నేర్వని చక్కని

ఆళ్లగడ్డ:

తరగతి గదిలో పలకాబలపం పట్టాల్సిన చిన్నారులు..శ్రామికులుగా మారుతున్నారు. చిత్తు కాగితాల వేటలో వారి భవిష్యత్ నలిగిపోతోంది. కొందరు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. పాలకుల వైఫల్యం.. అధికారుల నిర్లక్ష్యం.. ఫలితం బాలకార్మిక వ్యవస్థ రోజురోజుకూ పెరిగిపోతోంది. విద్యాహక్కు చట్టం అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఆళ్లగడ్డలో కనిపిస్తున్న వీధి బాలలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

బడి పిలుస్తోంది..బడిబాట.. ఇలా ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కావడం లేదు. జిల్లాలో సుమారు 2000 మంది బాలకార్మికులు ఉన్నారని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఆళ్లగడ్డ నియోజవర్గ పరిధిలో వీరి సంఖ్య 50 అని రికార్డులు వ్యక్తపరుస్తున్నాయి. అయితే వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంది. ఆళ్లగడ్డ పట్టణంలోనే వందల మంది చిన్నారులు బడిబయట ఉన్నారు. వీరంతా

గుంపులు గుంపులు
చెత్త కాగితాలు, ప్లాస్టి
సాగిస్తున్నారు. బ
పీల్చుస్తూ మత్తులో
మత్తులో ఓ బాలిక..
చంపేసి కంపచెట్లలో
ది. చిరిగిన దుస్తులు

చర్య
తీసుకుంట

వీధిబాలలు ఎక్కువగా డోన్,
తదితర ప్రాంతాలనుంచి వలసలు
బడిలో చేర్పించేందుకు ప్రయత్నించగా..
వారమే అని చెబుతున్నారు. అయినా ఇం
పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు
– శోభా



ర్భంగా కర్నూలు
ణనాథులకు బుధవారం
హించారు. నవరాత్రుల్లో
ారం స్వామివారిని భజ
ారు. నగరంలో నెల
 వద్ద ముందుగా నిర్ణ
క కార్యక్రమాలు నిర్వ
ాలనీ, ఎన్‌ఆర్ పేట, పాత
నగర్, ప్రకాశ్‌నగర్, అశో
ులింగేశ్వరనగర్ తదితర
ుని వద్ద సాయంత్రం
తో హోరెత్తాయి.

– కర్నూలు(హాస్పిటల్)



వెంకటరమణకాలనీలో గరిక పూజ చేస్తున్న మహిళలు



మద్దూర్‌నగర్‌లో కొలువైన లంబోదరుడు



ప్రకాష్‌నగర్‌లో గణనాథునికి పూజలు



ఇక్కడ చేతిలో గుడ్డముక్కను ముక్కుదగ్గర పెట్టుకుని పీలుస్తూ ఆనందంలో తేలిపోతున్న బాలిక... ఆళ్లగడ్డ పట్టణంలోని కడప రోడ్డులో నివాసముండే కుటుంబానికి చెందినది. బాలికతోపాటు మిగతా ఇద్దరు చిన్నారులు ఉదయం లేచింది మెదలు చెత్తదిబ్బల వెంట తిరుగుతూ కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు సేకరించుకొని వచ్చిన చిల్లర డబ్బులతో మత్తుకు బానిసలై పోతున్నారు. ఇలాంటి వారిలో కొందరు బాలికలు 13 సంవత్సరాలకే తల్లులవుతున్నారు.

మత్తుకు చిత్తు

...చేతులు..

...రాతలు

...గా వీధుల వెంట తిరుగుతూ
...క్ వస్తువులు సేకరిస్తూ జీవనం
...రంగంగా మత్తు పదార్థాలు
... జోగుతున్నారు. గత ఏడాది
...ఓ యువకుడిని రాయితో కొట్టి
... పడేసిన ఘటన వెలుగుచూసిం
... పీక్క పోయిన మొఖం.. చెరి
గిన జుట్టుతో చిన్నా
రులు



గమ్యం లేని ప్రయాణం..

తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు.

అటకెక్కిన ఆపరేషన్ ముష్కాన్

బడిఈడు పిల్లలు పాఠశాల బయట ఉన్నారని తెలుసుకుని వారిని దగ్గరలోని వసతి గృహాల్లో చేర్పించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆపరేషన్ ముష్కాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఒక్కో పోలీస్ సర్కిల్ పరిధిలో సీఐ, ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లు సభ్యులుగా ఉంటారు. వీరు..బడి బయట ఉన్న చిన్నారులు గుర్తించి వారికి కుటుంబ సభ్యులుంటే వారితో చర్చించాలి. చిన్నారులను వారికి ఇష్టమైన పాఠశాలల్లో చేర్పించి వారికి అవసరమైన వసతి కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డలో అమలు కావడం లేదు.

...లు

...ున్నాం

...పత్తికొండ, ఆదోని, ఆలూరు
...చ్చిన వారని తెలుస్తోంది. వీరిని
... మేము అక్కడ పాఠశాలల్లో చేరిన
...దులో కొందరిని ఆళ్లగడ్డ పట్టణంలోని
... తీసుకుంటున్నాం.

– ...వివేకవతి, ఎంఈఓ

ఎడ్యుశాట్‌తో విద్యారంగంలో మార్పు

- ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాదరావు
- ఆర్‌యూలో అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ సెమినార్
- పరిశోధనాత్మక వివరాలతో సావనీర్ విడుదల





మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ (ఇన్‌సెట్లో) సావనీర్ విడుదల దృశ్యం

కర్నూలు(ఆర్‌యూ): ఎడ్యుశాట్ ద్వారా విద్యారంగంలో మార్పులు రానున్నాయని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాదరావు తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీలో ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సెమినార్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా డాక్టర్ వరప్రసాదరావు మాట్లాడుతూ.. త్వరలో ఎడ్యుకేషన్ విభాగం కోసం ఎడ్యుశాట్‌ను ప్రయోగిస్తున్నామని తెలిపారు. ఫలితంగా విద్యార్థులకు వీడియో ద్వారా విద్యాబోధన చేయవచ్చన్నారు. శాటిలైట్ తయారీ విధానం, అది పనిచేసే విధానం, దాన్ని ఎలా లాంచ్ చేస్తారనే విషయాలను విద్యార్థులకు సవివరంగా విపులీకరించారు. నిట్ వరంగల్ అధ్యాపకులు డాక్టర్ సాయిప్రసాద్.. ఆప్టికల్ ఫైబర్ సెన్సార్ల గురించి వివరించారు. డాక్టర్ రాజిరెడ్డి.. లిథియం అయాన్ బ్యాటరీల పని విధానం, తక్కువ పరిమాణంలో ఎక్కువ శక్తినిచ్చే బ్యాటరీల తయారీ గురించి చెప్పారు. అంతకంటే ముందు యోగి వేమన విశ్వవిద్యాలయం ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె.కృష్ణారెడ్డి సెమినార్ ముఖ్య ఉద్దేశాన్ని తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేయనున్న ఆచార్యులు పుణ్యశేషుడుకు వైస్ చాన్సలర్ వై.నరసింహులు దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి వర్శిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించి స్వాగతోపన్యాసం చేశారు. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ పుణ్యశేషుడు కీలకోపన్యాసం చేశారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా ప్రొఫెసర్ డాక్టర్ సి.వి.కృష్ణారెడ్డి వ్యవహరించారు. ఈసీ మెంబర్లు డాక్టర్ ఆర్.సంజీవరావు, డాక్టర్ అబ్దుల్ ఖాదర్, కో–కన్వీనర్లు డాక్టర్ మహమ్మద్ దాదా, డాక్టర్ తన్వీర్ ఆలం, డాక్టర్ హనుమేష్, డాక్టర్ ధరణిధర్, డాక్టర్ శివశంకర్ యాదవ్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రామకృష్ణ, పీఆర్వో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవుల అభివృద్ధే లక్ష్యం

- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(సీసీఎఫ్) గోపీనాథ్



పర్యావరణ కేంద్రంలో లైబ్రరీని పరిశీలిస్తున్న సీసీఎఫ్, డీఎఫ్ఓ

మహానంది: రాష్ట్రంలో అడవుల సంరక్షణ , అడవుల అభివృద్ధే లక్ష్యంగా అటవీశాఖ కృషి చేస్తోందని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(సీసీఎఫ్) గోపీనాథ్ తెలిపారు. మహానందిలోని పర్యావరణ కేంద్రాన్ని రూ. 6.5లక్షలతో సుందరంగా తీర్చిదిద్దడంతో బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భౌగోళిక విస్తీర్ణం ప్రకారం 23 శాతం అడవులు ఉన్నాయని, వాటిని 50శాతం మేరకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో ఇప్పటి వరకు 15 లక్షల మొక్కలు నాటించామని, మరి కొద్దిరోజుల్లో ఆ సంఖ్యను 50లక్షలకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

సిబ్బంది కొరత..

వారంలో ప్రతి శనివారం మొక్కలు నాటిస్తున్నామని, అందులో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, రైతులు వ్యవసాయ పొలాల్లో, గ్రామీణ ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటిస్తున్నామని చెప్పారు. నవంబరులోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని అన్నారు. అటవీశాఖలో గత ఆరేళ్లుగా ఎలాంటి నియామకాలు జరగలేదని, 30శాతం సిబ్బంది కొరత ఉందన్నారు. అటవీశాఖలో భద్రత దృష్ట్యా ఔట్‌సోర్సింగ్ ప్రక్రియ లాంటి వాటి ద్వారా నియామకాలు జరగలేదన్నారు.

పర్యావరణ కేంద్రానికి హంగులు..

మహానంది పర్యావరణ కేంద్రంలో వివిధ వన్యప్రాణుల అరుపులు ఎలా ఉంటాయో తెలిపేలా సౌండ్ సిస్టమ్స్, విజువల్స్ చూసే అవకాశాన్ని కల్పిస్తున్నామని గోపీనాథ్ తెలిపారు. వన్యప్రాణులు, వాటి సంరక్షణ చట్టాలు, అడవులు, విజ్ఞానం, ఇతర సంబంధిత పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. పెద్దలు రూ. 10, పిల్లలు రూ. 5 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

జలం కాదు.. గరళం!



...షితమే..

పత్తికొండలో కలుషిత నీరు సరఫరా అవుతోంది. పట్టణంలో 17 వార్డు సంజీవరాయనగర్ కాలనీలో సమస్య ఎక్కువగా ఉంది. కాలనీలో 2,500 మంది జీవనం సాగిస్తున్నారు. రెండు రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నీళ్లు తాగేందుకు కాదుకదా.. స్నానం చేయడానికి పనికిరావడం లేదు. నీళ్లు శరీరంపై పడితే దురద వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండను ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు కనీసం తాగునీరు కూడా సరఫరా చేయలేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నీటి సమస్య పరిష్కారం కోసం మొదటి సారి రూ.70లక్షలు, రెండోసారి రూ.50 లక్షలు మంజూరు చేసిన నిధులను అధికార పార్టీ నాయకులు దుర్వినియోగం చేశారనే విమర్శలు ఉన్నాయి. పత్తికొండలో నీరు కలుషితమైన మాట వాస్తమేనని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణకుమార్ తెలిపారు. వర్షాలు పడుతుండడంతో ఇలా జరుగుతోందని, చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– పత్తికొండ



సరఫరా అవుతున్న కలుషిత నీరు ఇవే..

రూఫ్ గార్డెన్‌కు ప్రోత్సాహం



కర్నూలులో రూఫ్ గార్డెన్ దృశ్యాలు



పాడి-పంట

ఇంటి పై కప్పులపై ఇష్టమైన పంటల సాగును ప్రోత్సహించాలని జిల్లా అధికారులు నిర్ణయించారు. ఇందుకు కర్నూలు నగరపాలక సంస్థ, ఉద్యాన శాఖ సంయుక్తంగా పంట సాగుకు అవసరమైన ఇన్‌పుట్స్‌ను అందజేస్తాయి. అయితే ఈ రూఫ్ గార్డెన్‌లను ఎలా ఏర్పాటు చేసుకోవాలి, వాటి అభివృద్ధి, ఉపయోగాలు, ప్రోత్సాహకాలు, తదితర వాటిపై కర్నూలు ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాథరెడ్డి వివరించారు ఆయన మాటల్లోనే.... -కర్నూలు(అగ్రికల్చర్)

- 50శాతం సబ్సిడీపై ఇన్‌పుట్స్
- ఉద్యానశాఖ, నగరపాలక సంస్థ ప్రణాళిక
- ముందుకు వచ్చే వారికి ప్రత్యేక శిక్షణ
- ఇంటి పైకప్పులపై పంటల ఏర్పాటుకు ఉద్యానశాఖ ఏడీ సూచనలు

ఉపయోగాలు...

- ఇంటి పై కప్పులపై ఉండే ఖాళీ ప్రదేశాల్లో కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు, పూలమొక్కలు, అలంకరణ మొక్కలన్నింటినీ సమర్థవంతంగా పెంచుకోవచ్చు. వీటిని పెంచుకోవ డం వల్ల ఖర్చులు తగ్గతాయి. సంవత్సరం పొడవునా సేంద్రీయ పద్ధతిలో పండ్లు, కూరగాయలు పెంచుకోవడం వలన నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చు.

తీసుకోవలసిన జాగ్రత్తలు.. :

పైకప్పు మొక్కలు, కుండీ బరువు మోయగలిగే సామర్థ్యం ఉండాలి. పైకప్పు కారకుండా, మరుగునీటి పారుదల సౌకర్యం కలిగి ఉండాలి. నీటి వసతి కల్పించేలా లేదా నీటి నిల్వకు ట్యాంకు ఉండాలి. సూర్యరశ్మి, గాలి బాగా తగిలేలా ఉండాలి.

ప్రణాళిక:

- మొక్కలు పెంచడానికి మురుగునీరు పోవడానికి రంధ్రాలున్న కుండీలు లేదా కంటైనర్లు లేదా పడకలను ఎంచుకోవచ్చు.
- లోపలి వైపు మెరుపు లేని కుండీలు ఎంచుకోవాలి. మెరుపు ఉంటే సీసం మట్టి మిశ్రమంలో కలుస్తుంది.
- సింథటిక్ కంటైనర్లు తేలికగా ఉంటాయి. కానీ బంక మన్ను, టెర్రకోటా, పింగాణి కుండీల కన్నా త్వరగా వేడెక్కుతాయి. వాటితో పాటు మట్టి, వేర్లు కూడా వేడెక్కుతాయి. అందువల్ల ఎక్కువసార్లు నీరు ఇవ్వాల్సి వస్తుంది.

అనువైన పంటలు :

కొత్తమీర, గోంగూర, పాలకూర, మెంతి కూర, తోట కూర, పుదీన, చుక్కకూర, బచ్చలి తదితరాలు. క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, ఉల్లి, ఆలుగడ్డ, అల్లం, చామదుంప, వంకాయ, టమాట, బెండ, కూర మిరప, గోరుచిక్కుడు, కాకర, బీర, సోర, పొట్లకాయ, కరివేపాకు, మునగ.క్యాబేజి, క్యాలీఫ్లవర్, నూల్‌కోల్.

పండ్ల రకాలు: అరటి, బొప్పాయి, అత్తి, ఉసిరి, జామ, నిమ్మ.

సుగంధ ద్రవ్యాలు: పసుపు, మెంతులు, కొత్తమీర.

మట్టి...

- కంటైనర్లలో తోట మట్టి లేదా పాటింగ్ మిశ్రమాలను ఉపయోగించడం వల్ల మంచి ఉత్పాదకతను సాధించవచ్చు.
- కంటైనర్లలో మట్టిని ఏడాదికోసారి మార్చాలి. మట్టిని మార్చి మొక్కను తిరిగి నాటాలి లేదా కుండీలలో ఉన్న మట్టిపై కొత్త మట్టి వేయాలి. మట్టి ఉదజని సూచిక 6–7.5 మధ్య ఉండాలి.
- మట్టి బరువు తగ్గించుకోవడానికి పీట్ మాస్ లేదా సాయల్ రైటును ఉపయోగించవచ్చు. అయితే వీటి ధర ఎక్కువ కాబట్టి తోట మట్టితో లేదా ఎరువుతో కలిపి వాడాలి.
- తోట మట్టి మిశ్రమం 2 భాగాలు ఎర్ర మట్టి + 1 భాగం ఇసుక + 1 భాగం కంపోస్టును కలిగి ఉంటుంది.

ముఖ్య జాగ్రత్తలు...

- ఇంజనీర్‌ను సంప్రదించి ఇంటి కప్పు భరించే బరువు బట్టి మొక్కలను ఎంచుకోవాలి..
- ఇంటి కప్పును పెయింట్, సిల్పాలిన్ షీట్‌లలో వాటర్‌ప్రూఫ్ చేయాలి.

ఉద్యాన శాఖ ప్రోత్సాహం...

- ఇంటి పైకప్పులపై 40 చ.మీలలో కూరగాయలను పెంచుకోవడానికి, 50 శాతం ప్రభుత్వ రాయితీతో ఒక కిట్ రూపంలో పట్టణ పౌరులకు ఇస్తారు. ఈ కిట్‌లో సిల్పాలిన్ కవర్స్, పాటింగ్ మిక్చర్, విత్తనాలు, వేప చెక్క, వేప నూనె, పరికరాలు, పొట్రె, పాలిఫీడ్, సంచులు ఉంటాయి. ఈ కిట్ పూర్తి విలువ రూ.6 వేలు. దీనిలో ఉద్యాన శాఖ రూ.3 వేలు రాయితీ ఇస్తుంది.

రాయితీ పొందడానికి అర్హతలు

కర్నూలు నివాసి అయి ఉండాలి. అడ్రస్ ప్రూఫ్ మరియు పాస్‌ఫొటో సమర్పించాలి. ఒకవేళ అద్దెకు ఉండేవారు అయితే యజమాని నుంచి నో అబ్జెక్షన్ లెటర్, నీటి వసతి కలిగివుండాలి. ఈ తోటల పెంపకంపై అనుభవజ్ఞులైన పెంపకందారులు, శాస్త్రవేత్తలతో శిక్షణ ఇప్పిస్తారు. ఔత్సాహికులు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలి.

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ టోల్ ఫ్రీ నంబర్ – 1800 425 9766

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ – 08518 – 225195

అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలు – 08518 – 277194

నారు పెంపకంలో మెలకువలు :

- చాలా వరకు కూరగాయలు నారు పెంచి నాటుకోవాలి.
- పెద్ద గింజలున్న బెండ, తీగజాతి, కూరగాయల్లోను నేరుగా విత్తుకోవచ్చు.
- ప్రొట్రేలు నారు పెంచడానికి చాలా అనువుగా ఉంటాయి.
- మూడు,నాలుగు వారాల నారు మొక్కల్ని వేరు ను కదల్చకుండా ముద్దతో పాటు నాటాలి.

1న అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

నూనెపల్లె: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు సెప్టెంబర్ 1వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ డివిజన్ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ తెలిపారు. సాయిబాబా నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను విస్మరిస్తోందని ఆరోపించారు. వారికి మద్దతుగా సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. సెప్టెంబర్ 1న స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించి 11వ తేదీ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు నాయకత్వంలో బస్సు యాత్ర ప్రారంభిస్తామన్నారు. యాత్ర 13 జిల్లాల్లో సాగుతుందని చెప్పారు. సమావేశంలో సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి కె. ప్రసాద్, అగ్రిగోల్డ్ బాధితుల సంఘాల నాయకులు ఖాదర్, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పత్తి సాగు

- ముందుకు సాగని వరి

కర్నూలు(అగ్రికల్చర్): ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో పత్తి సాగు గణనీయంగా పెరిగింది. సాధారణ సాగు 2.08 లక్షల హెక్టార్లు ఉండగా ఈ నెల 30 నాటికి 2,24,090 హెక్టార్లలో సాగైంది. అయితే వివిధ ప్రాంతాల్లో గులాబీరంగు పురుగు ప్రబలడం ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది పత్తి ధర ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది సాగు పెరిగింది. పత్తి సాగును తగ్గించేందుకు జిల్లా వ్యవసాయాధికారులు ప్రయత్నించినా ఫలించలేదు. కాగా వరి, మిరప సాగు తగ్గిపోయింది. ప్రాజెక్టులకు నీరు చేరకపోవడంతో కాల్వల కింద వరిసాగు ప్రశ్నార్థకంగా మారింది. వరి సాధారణ సాగు 76,474 హెక్టార్లు కాగా కేవలం 11,246 హెక్టార్లలో మాత్రమే సాగైంది. మిరప సాధారణ సాగు 16936 హెక్టార్లకు గానూ 8,168 హెక్టార్లలోనే సాగైంది. వేరుశనగ సాధారణ సాగు 1,10,124 హెక్టార్లు కాగా 81,579 హెక్టార్లలో సాగైంది. అయితే మొక్కజొన్న సాగు పెరిగింది. 31,399 హెక్టార్లకు గానూ 34,838 హెక్టార్లలో సాగు కావడం విశేషం.ఖరీఫ్ సాధారణ సాగు 6.36 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 4,80,187 (75శాతం) పంటలు సాగయ్యాయి.

‘అభినందన’ మందులు వాడొద్దు

- పనిచేయడం లేదని అధికారుల సూచన
- జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ తీర్మానం



మాట్లాడుతున్న పశు సంవర్ధక శాఖ జేడీ సుదర్శన్ కుమార్

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం పశువైద్యానికి నాణ్యమైన మందులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ కుమార్ తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో మందుల సరఫరాపై జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అభినందన అనే కంపెనీకి చెందిన మందులు నాణ్యత లేవని, రోగాలపై అసలు పనిచేయడం లేదని వీటిని జిల్లాకు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. అలాగే అభినందన కంపెనీ మందులు జిల్లాకు అవసరం లేదని కమిటీ తీర్మానం చేసింది. రేట్ కాంట్రాక్టు ఉన్న 50 కంపెనీల్లో కొన్ని కంపెనీల మందులు బాగా పనిచేస్తున్నాయని వాటిని తెప్పించాలని కమిటీ సభ్యులు సూచించారు. జేడీ మాట్లాడుతూ వాటినే తెప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో కర్నూలు, ఆదోని, నంద్యాల, ఆళ్లగడ్డ డీడీలు సీవీ రమణయ్య, పి.రమణయ్య, జీవీ రమణ, వరప్రసాద్, గొర్రెల అభివృద్ధి విభాగం ఏడీ డాక్టర్ చంద్రశేఖర్, వెటర్నరీ పాలిక్లినిక్ డీడీ హమీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో ఆర్ఏఆర్ఎస్

నంద్యాలఅర్బన్ : ప్రధాన పంటలైన వరి, పత్తి, పప్పుశనగ, పొద్దుతిరుగుడు, జొన్న, కొర్ర, పొగాకు తదితర పంటల సాగులపై పరిశోధనలు జరిపి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రగతి పథంలో నిలిచిందని ఏడీఆర్ డాక్టర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. నేడు పదవీ విరమణ చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అత్యల్ప వర్షపాత మండలమైన ఆర్ఏఆర్ఎస్ ఏ గ్రేడ్ ఉత్తమ పరిశోధనా స్థానంగా, కదిరి బీ గ్రేడ్ పరిశోధనా స్థానంగా పురస్కారాలు అందుకున్నాయన్నారు. నంద్యాల సోనా నోటిఫికేషన్ విడుదలైందని, పప్పు శనగలో ఎన్‌బీఈజీ–47, పొద్దుతిరుగుడులో ప్రభాత్ ఎన్‌డీఎస్‌హెచ్–1012, వేరుశనగలో అమరావతి వంగడాలు విడుదలయ్యాయని చెప్పారు. కొర్రలో స్వల్పకాలిక రకాలైన ఎస్ఐఏ 3223, 3222, జొన్నలో ఎన్‌జే 2647, ఎన్‌జే 2446 వంగడాలు పరిశోధనలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. 2016–17 కు 5వేల క్వింటాళ్ల మూలవిత్తనం, 10వేల క్వింటాళ్ల బ్రీడర్ విత్తనం, 15వేల క్వింటాళ్ల ఫౌండేషన్ విత్తనం ఉత్పత్తి చేశామని వీటిని రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు చేపట్టామని వివరించారు.

రబీ విత్తనాలకు ప్రతిపాదనలు

కర్నూలు(అగ్రికల్చర్): అక్టోబరు నుంచి మొదలయ్యే రబీ సీజన్‌కు సంబంధించి సబ్సిడీపై విత్తనాల పంపిణీకి జిల్లా వ్యవసాయ యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. సబ్ డివిజన్‌ల నుంచి వివరాలు సేకరించి ప్రతిపాదనలను పంపామని వ్యవసాయ అధికారులు తెలిపారు. రబీలో జిల్లాలో ప్రధానంగా శనగ 2,09,300 హెక్టార్లలో సాగు కావచ్చని అంచనా వేశారు. ఇందుకు శనగ విత్తనాలు 1.57 లక్షల క్వింటాళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించారు. వేరుశనగ 7500 క్వింటాళ్లు, మినుము 515, జొన్న 790, మొక్కజొన్న 20, పెసర 22 క్వింటాళ్ల ప్రకారం అందజేయాలని కోరారు.

గడువు పెంపు

కర్నూలు సిటీ: కశ్యప స్కీమ్ గడువును ప్రభుత్వం పెంచిందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు తెలిపారు. బుధవా రం స్థానిక బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, వితంతువులు, ఏ జీవనాధారం లేక భర్త వదిలివేసిన వారికి రిజిస్టరైన వృద్ధాశ్రమం చూపిస్తే వారికి ప్రభుత్వం నెలకు రూ. 3వేలు పింఛన్ ఇస్తుందన్నారు. స్కీమ్ గడువు నేటితో ముగిసేదని, అయితే అధిక శాతం మందికి లబ్ధి చేకూర్చాలని వచ్చే నెల 15 వరకు పొడిగించారని చెప్పారు. విద్యాభారతి పథకానికి వచ్చే నెల 30 చివరి గడువన్నారు. కప్పగంతుల రామారావు, సముద్రాల శ్రీదేవి, గడివేముల ఆదినారాయణశాస్త్రి, శ్రీధర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

4న యువ సాంస్కృతిక పోటీలు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు డివిజనల్ స్థాయి యువ సాంస్కృతిక పోటీలు సెప్టెంబర్ 4వ తేదీన స్థానిక డాక్టర్స్ కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి సుధాకర్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు పోటీల పోస్టర్‌ను బుధవారం స్థానిక బి.క్యాంపులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం(కర్నాటక, హిందుస్తానీ), శాస్త్రీయ నృత్యం(భరత నాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సి, మణిపురి), శాస్త్రీయ వాయిద్య పరికరాలు(వీణ, సితార, ఫ్లూట్, తబల, మృదంగం, హార్మోనియం, గిటార్, వయోలిన్), జానపద నృత్యం, జానపద గీతం(గ్రూప్), వక్తృత్వం(ఇంగ్లీష్), వన్ యాక్ట్ ప్లే గ్రూప్ ఇంగ్లీష్/హిందీ(ఏకాంకిక) మొదలైన అంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే కళాకారులు తమ/బృంద పేరును(సభ్యులతో కలిపి) ఎం. నాగన్న, హిస్టరీ లెక్చరర్‌ను గాని, సెల్ నం. 9440714847ను సంప్రదించాలన్నారు. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారిని 12న నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రంగారెడ్డి, సెట్కూరు మేనేజర్ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై నిఘా

- నేర సమీక్షలో జిల్లా ఎస్పీ గోపీనాథ్ జట్టి



నేర సమీక్షలో డీఎస్పీలతో మాట్లాడుతున్న ఎస్పీ గోపీనాథ్ జట్టి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) :

నేరాల నియంత్రణ కోసం సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ గోపీనాథ్‌జట్టి.. డీఎస్పీలను ఆదేశించారు. ఫ్యాక్షన్, ఇతర ప్రభావిత గ్రామాల్లో వారానికి ఒక్కసారైనా పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలతో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. పోలీసు స్టేషన్లలో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. కానిస్టేబుళ్లలో నేర దర్యాప్తు నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి డివిజన్‌లో షీ టీమ్స్‌ను నియమించుకోవాలని సూచించారు. మహిళలపై జరిగే అత్యాచారాలు, దోపిడీలను నివారించేందుకు షీ టీమ్స్ పనిచేస్తాయన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక స్టిక్కర్లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రతా నియమావళిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ఈ–చలానా విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను జిల్లా ప్రజలందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందిని గుర్తించి అవార్డులు, రివార్డులకు సిఫారసు చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు పి.షేక్షావలి, ఐ.వెంకటేష్, ఓఎస్‌డీ రవిప్రకాష్, డీఎస్పీలు జె.బాబుప్రసాద్, డీవీ రమణమూర్తి, కొల్లి శ్రీనివాసరావు, చక్రవర్తి, వెంకటాద్రి, హుస్సేన్‌పీరా, బాబా ఫకృద్దీన్, మురళీధర్, వినోద్‌కుమార్, రాజశేఖర రాజు, రామచంద్ర, సీఐలు సుబ్రమణ్యం, ములకన్న, డీసీఆర్‌బీ ఎస్ఐ పులిశేఖర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి



మాట్లాడుతున్న ఎంఏ సోమశేఖర్

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : న్యాయవాదులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, లోక్‌అదాలత్ జిల్లా జడ్జి ఎంఏ సోమశేఖర్ సూచించారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానల్ లాయర్లు, పారాలీగల్ వలంటీర్లకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ న్యాయ సహాయ కేంద్రాల్లో లాయర్లు ప్రతి బుధవారం అందుబాటులో ఉండి కక్షిదారులకు తగిన న్యాయ సలహాలు ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ చట్టాలను వివరించారు.



హాజరైన న్యాయవాదులు

ఉరుకుంద ఆలయ హుండీ లెక్కింపు

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం హుండీని స్థానిక కాలక్షేపపు మండపంలో బుధవారం లెక్కించారు. అమావాస్య రోజు.. భక్తులు స్వామి వారికి నగదు రూపంలో రూ. 11,70,028 సమర్పించినట్లు ఆలయ పాలక మండలి అధ్యక్షుడు చెన్నబసప్ప, ఈఓ మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. అలాగే వెండి 2.5కిలోలు, బంగారం 1.5 గ్రాములు వచ్చిందన్నారు. ఎస్ఐ సుబ్రమణ్యంరెడ్డి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల

కర్నూలు సిటీ: ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల లక్ష్మీకాంతయ్యను నియమించినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియమాక పత్రాన్ని అందజేశారని పేర్కొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అసంపూర్తి..అవస్థలు జాస్తి

- పైపులైన్ లీకేజీలకు అరకొర మరమ్మతులు
- శివారు కాలనీల్లో చిత్తడి రోడ్లపైనే రాకపోకలు





పోస్టల్‌కాలనీలో అధ్వానంగా మట్టి రోడ్డు (ఇన్‌సెట్లో) గోతిని పూడ్చకుండా వదిలేసిన దృశ్యం

మాధవనగర్ (కల్లూరు):

శివారు కాలనీల్లో అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధనలక్ష్మీనగర్‌లో రూ. 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డు..18 నెలలకే గుంతలమయంగా మారింది. అయితే అధిక లోడుతో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని అందువల్లే గుంతలు ఏర్పడుతున్నాయని అధికారులు సాకులు చెబుతున్నారు. పోస్టల్ కాలనీలో తాగునీటి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టేందుకు గోతులు తవ్వేశారు. ఇంతవరకు దానిని పూడ్చలేదు. వీధి లైట్లు వెలగకపోవడంతో ఎక్కడ గోతులు తీశారో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని కాలనీల్లో కాలువలు నిర్మించి సీసీ రోడ్లు వేయడం మరిచిపోయారు. మరికొన్ని వీధుల్లో కాలువలు, రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం నిలిచిపోయి మూడు రోజులు అవుతున్నా శివారు కాలనీల్లో దారులు ఇంకా చిత్తడిగానే ఉన్నాయి.

గుంతలు పూడ్చాలి



తాగునీటి పైపులైన్ లీకేజీల మరమ్మతులకు తీసిన గుంతలు అలాగే వదిలేశారు. వారం రోజులు అవుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. గుంతలు అలాగే ఉండటంతో రాత్రి సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నాం.

– పాపన్న, పోస్టల్‌కాలనీ

వర్షాకాలంలోనూ నీటి ఎద్దడి



గతంలో రెండు రోజులకోసారి నీరు సరఫరా చేసేవారు. వర్షాకాలం వచ్చి 3 నెలలు అవుతున్నా నీటి సమస్య తీరలేదు. నాలుగు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తున్నారు. శివారు కాలనీల్లో ఎక్కడా చేతి పంపులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.

– మద్దయ్య, ధనలక్ష్మీనగర్

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : ఈ నెల 26వ తేదీ బి.తాండ్రపాడు సమీపంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నీలి అభిలాష్ అనే యువకుడు బుధవారం మృతి చెందాడు. బైక్‌పై వెళ్తూ బోల్తా పడడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు అతడిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మూడు రోజులుగా చికిత్స పొందుతున్న అభిలాష్ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్‌ఐ గిరిబాబు తెలిపారు.

క్రైమ్ కార్నర్

బచ్‌పన్, శ్రీసాయికృష్ణ విద్యానికేతన్‌లో క్రీడాదినోత్సవం

కర్నూలు సిటీ: స్థానిక రామచంద్రానగర్‌లోని బచ్‌పన్, శ్రీసాయికృష్ణ విద్యానికేతన్‌లలో బుధవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్‌ను ఆ విద్యా సంస్థల డైరెక్టర్ వై.మీనా అందజేశారు.

బాధిత కుటుంబానికి చేయూత

కర్నూలు సిటీ: ఓర్వకల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న శాంతకుమారి మంగళవారం టిప్పర్ ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విద్యార్థిని అంత్యక్రియలకు ఇంటర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయ అధికారి పరమేశ్వరరెడ్డి, డీవీఈఓ సుబ్రమణ్యేశ్వరరావు రూ. 10 వేల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఉదయలక్ష్మి ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని ఇచ్చినట్లు ఆయన బుధవారం ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్తం

మిలీనియం మార్చ్‌కు ఎంటీఎఫ్ మద్దతు

కర్నూలు(టౌన్) : ఏపీ సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న మిలీనియం మార్చ్‌కు మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం నాయకులు వెంకటరెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ఈ మార్చ్ జరుగుతుందని మున్సిపల్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

1న ఆళ్లగడ్డ అగ్రిగోల్డ్ ఏజెంట్ల సమావేశం

కల్లూరు (రూరల్): స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆళ్లగడ్డ పట్టణ అగ్రిగోల్డ్ ఏజెంట్ల సమావేశం సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు ఎస్.మల్లికార్జున, జి.రమేష్, పి.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 11న జరగబోయే అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర గురించి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు హాజరవుతారని, ఆళ్లగడ్డ పట్టణ చుట్టు పక్కల గ్రామాల ఏజెంట్లు పాల్గొనాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

- రెవెన్యూ అధికారులు, పోలీసులతో ఆర్డీఓ హుసేన్‌సాహెబ్
- గణేష్ నిమజ్జనం, బక్రీద్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ హుసేన్ సాహెబ్

కర్నూలు సీక్యాంప్: వినాయక నిమజ్జనం, బక్రీద్ పండగ ఒకే రోజు సెప్టెంబర్ 2న రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఆర్డీఓ హుసేన్‌సాహెబ్ రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులను కోరారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రోడ్లమీద ఆకతాయిల ఆగడాలకు కళ్లెం వేయాలని ఆదేశించారు. ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులున్నా వెంటనే కంట్రోల్ రూంకు సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ నిత్యానంద రాజు, సీనియర్ అసిస్టెంట్ తహేరాబాను, జయకృష్ణ, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ ఆటలో రాణించాలి

క్రీడలు



రగ్బీ క్రీడలో ప్రాక్టీసు చేయిస్తున్న విదేశీ కోచ్‌లు

కర్నూలు (టౌన్): రగ్బీ క్రీడను బాగా సాధన చేసి రాణించాలని రగ్బీ క్రీడల కోఆర్డినేటర్ టీజీ భరత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీఆర్‌ఆర్ స్కూల్ క్రీడా మైదానంలో 1600 మంది బాలబాలికలకు రగ్బీ క్రీడలో శిక్షణను విదేశీ కోచ్‌లతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెట్–ఇన్–టు రగ్బీ పేరుతో ఈ క్రీడ పట్ల బాలబాలికలకు ఆసక్తి పెంచేందుకు విదేశాల నుంచి ఐదు గురు కోచ్‌లను ఇక్కడికి రప్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రగ్బీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సి.ఆర్.ఆర్. స్కూలు ఇన్‌చార్జ్ ఆశా తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉందాం

– బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయుడు



విద్యార్థినికి చెక్కు అందిస్తున్న బాలకృష్ణ అభిమానులు

కర్నూలు సీక్యాంప్ : నైపుణ్యం కలిగిన పేద విద్యార్థులకు అండగా నిలబడదామని నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయుడు చెప్పారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా 100 మంది పేద విద్యార్థులకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు నందమూరి అభిమాన సంఘం అండగా ఉంటుందన్నారు. త్వరలో విడుదల కానున్న బాలకృష్ణ కొత్త చిత్రం పైసా వసూల్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు ఆర్యశంకర్, నందిమధు, చంద్ర, హుసేన్, సలీం, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

కర్నూలు (రాజ్‌విహార్): విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కర్నూలు ఆపరేషన్స్ డీఈ శ్రీనివాసులను కలిసి వినతిపత్రం అందించారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుంచి పవర్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తానని చెప్పి విస్మరించిందన్నారు. సెప్టెంబరు 30వ తేదీ తరువాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్‌ఈ భార్గవరాముడికి సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల సంఘం రీజనల్ కార్యదర్శి రాజగోపాల్ రావు, నాయకులు భాస్కర్, భీమేష్ ఆచారి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో బెల్ట్ గ్రేడింగ్ పోటీలు



బెల్టు గ్రేడింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో శిక్షకులు

వెంకటరమణ కాలనీ (కర్నూలు, టౌన్) : స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో యూనివర్సల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు పాల్గొని చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించి వివిధ రకాల బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ జోనల్ ఇన్‌చార్జి పవన్‌కుమార్ మాట్లాడుతూ కరాటే, ఉషూ శిక్షణ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, పాఠశాల శిక్షకుడు రాఘవేంద్ర, బెల్ట్ ఎగ్జామినర్ టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం



2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ

అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			



పి. నీలకంఠయ్య
జెడ్పీహెచ్ఎస్,
కమ్మకంద్రిగ,
చిత్తూరు జిల్లా.

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..

పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు.

ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు – 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు–10 మార్కులు
3) ప్రయోగశాల పనులు – 10 మార్కులు
4) లఘు పరీక్ష–20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందు కోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.



కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ – పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

M

1 . man may The Banking Ombudsman reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above


2 . ing set up Who among the follow the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)? V
a) GOI
b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing can Who among the follo issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balance As per the sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt not Compensation exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . Priority As per Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these



G

7 . 500 w Currency note of Rs. have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms are Which of the following used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1 As per the existing
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARD If the fourth letter is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification The validity of the GST c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15
a) National & International Exchange of India The Headquarters of Tra
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above Net Owned Funds of
e) National Industrial Exchange of India


K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) b	11) c	12) c
13) c	14) e	15) b	16) c

In NRE account "R" stan

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?



మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.

ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

తెలుసా!


డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు



ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం




కిందిరెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి


పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి




రంగులు వేయండి



మహానందిలో 21 నుంచి శరన్నవరాత్రులు

– వివిధ అలంకారాల్లో దర్శనమివ్వనున్న అమ్మవారు



కామేశ్వరీదేవి అమ్మవారు

మహానంది: సెప్టెంబర్ 21 నుంచి మహానంది క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం పండితుడు రవిశంకర అవధాని తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 21న శైలపుత్రిదుర్గ, 22న బ్రహ్మచారిణీదుర్గ, 23న చంద్రఘంట దుర్గ, 24న కూష్మాండదుర్గ, 25న స్కందమాత దుర్గ, 26న కాత్యాయినీదుర్గ, 27న కాళరాత్రి దుర్గ, 28న మహాగౌరీదుర్గ, 29న సిద్ధిధాత్రిదుర్గ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. 30వ తేదీన విజయదశమి రోజున మహానంది క్షేత్రంలో వెలిసిన కామేశ్వరీదేవి అమ్మవారు నిజరూపంలో దర్శనమిస్తారన్నారు. అదేరోజు సాయంత్రం కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులు స్థానిక ఈశ్వర్‌నగర్ వద్ద ఉన్న జమ్మిచెట్టు వద్దకు చేరతారన్నారు. జమ్మిచెట్టు వద్ద స్వామి, అమ్మవారికి విశేష పూజల అనంతరం తిరిగి మహానందికి వస్తారని తెలిపారు. మహానంది క్షేత్రంలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు స్వయంగా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని, దాతలు రూ.11,116 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీరికి నవరాత్రుల్లో ఒకరోజు ఉదయం సుప్రభాత సేవ నుంచి రాత్రి ఏకాంతసేవ వరకు, శత చండీయాగం, అలంకార పూజ, సహస్ర దీపాలంకరణసేవ, గ్రామోత్సవం సేవల్లో పాల్గొనవచ్చన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలోనే వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు స్వామి, అమ్మవారి శేష వస్త్రాలు, వెండిడాలరు అందించి వేదాశీర్వచనం చేయిస్తామన్నారు.

మత సామరస్యాన్ని చాటుదాం

- 2న వినాయక నిమజ్జనం, బక్రీదు వేడుకలు
- హిందూ-ముస్లింలు శాంతియుతంగా మెలగాలి
- ఐక్యతా స్ఫూర్తితో జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలి
- శాంతి ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎస్పీ





ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్‌జట్టి (ఇన్‌సెట్లో) బెలూన్లు ఎగురవేస్తున్న కలెక్టర్, ఎస్పీ

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): సెప్టెంబర్ 2న వినాయక నిమజ్జనం, బక్రీదు వేడుకలను శాంతియుతంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్‌జట్టి సూచించారు. హిందూ-ముస్లింలు ఐక్యతా స్ఫూర్తితో కర్నూలు జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలన్నారు. బుధవారం జమ్మిచెట్టు నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు హిందూ-ముస్లింలు భాయి భాయి నినాదాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. జమ్మిచెట్టు వద్ద అన్ని వర్గాల ప్రజలతో సమావేశమై న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్‌జట్టీ శాంతి హితోపదేశం చేసి శాంతి కపోతాలు, బెలూన్లను ఎగుర వేశారు. అనంతరం ర్యాలీ చిత్తారి వీధి జంక్షన్, కర్నూలు వన్ టౌన్ పోలీసు స్టేషన్ మీదుగా పూలబజార్, గడియారం ఆసుపత్రి, పెద్దమార్కెట్, అంబేడ్కర్ సర్కిల్, కొండారెడ్డి బురుజు, తెలుగు తల్లి విగ్రహం వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న హిందూ-ముస్లింలు సోదరులుగా మెలుగుతామని ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి ర్యాలీలో అడిషనల్ ఎస్పీలు షేక్ షాక్షావలి, ఐ.వెంకటేష్, డీఎస్పీ రమణామూర్తి, సీఐలు ములకన్న, నాగరాజుయాదవ్, డేగల ప్రభాకర్, కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, మహేశ్వరరెడ్డి, ఆర్ఐలు రంగముని, రామకృష్ణ, ముస్లిం మత పెద్దలు, గణేష్ కేంద్ర మహోత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి సుంకేసుల నీరు

- ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి
- కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): సెప్టెంబర్ 2న కర్నూలులో నిర్వహించే గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. 2వ తేదీ ఉదయం లోపు కర్నూలుకు చేరే విధంగా సుంకేసుల జలాశయం నుంచి నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ఎస్ఈని ఆదేశించారు. నీటి కొరత ఉన్నందున కేసీలో నీరు ముందుకు వెళ్లకుండా ఇసుక బస్తాలు, అడ్డుగోడలు ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు, లైటింగ్ సదుపాయం, నగరంలో పారిశుద్ధ్య పనులు, తాగు నీరు, వైద్య శిబిరాలు, విగ్రహాల నిమజ్జనానికి క్రేన్‌లు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథరెడ్డి, డీఎస్పీ రమణమూర్తి, ఆర్‌అండ్‌బీ ఈఈ జయరామిరెడ్డి, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు కిష్టన్న, బాలసుబ్రమణ్యం, సందడి సుధాకర్, కాళంగి నరసింహవర్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు ఆరుగురు డిప్యూటీ తహసీల్దార్ల కేటాయింపు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాకు ఆరుగురు డిప్యూటీ తహసీల్దార్లను కేటాయిస్తూ రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ అనిల్‌చంద్ర పునీత ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూపు-2 ద్వారా ఎంపికై న వారిలో జిల్లాకు ఆరుగురిని కేటాయించారు. వీరికి ఏడాది పాటు జిల్లాలో శిక్షణ ఇచ్చిన అనంతరం పోస్టింగ్‌లు ఇస్తారు. అయితే జిల్లాకు అలాట్ అయిన వారు కలెక్టర్ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాల్సి ఉంది.

బదిలీ టీచర్లకు నేడు ఉత్తర్వులు

కర్నూలు సిటీ: ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు గురువారం డీఈఓ కార్యాలయంలో బదిలీ ఉత్తర్వులు తీసుకోవాలని డీఈఓ తాహెరా సుల్తానా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి ఉత్తర్వులు అందజేయనున్నామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నూతన స్కూళ్లలో జాయిన్ కావాలని ఆమె సూచించారు.

3న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

కర్నూలు(టౌన్): సెప్టెంబర్ 3వ తేదీ స్థానిక ఎ.క్యాంప్ మాంటిస్సోరి పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి జి.శోభన్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ బాలబాలికలకు పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.

డీఈఓగా డైట్ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి?

- జిల్లాకు డీఈఓగా వచ్చేందుకు ఆసక్తి చూపని అధికారులు
- పీఓగా తాహెరా సుల్తానాను నియమించే అవకాశం?



కర్నూలు సిటీ: జిల్లా విద్యాశాఖ అధికారిగా పదోన్నతుల ద్వారా వచ్చేందుకు అధికారులు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. గతంలో జరిగిన సంఘటనలు, కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకుల తీరు, రాజకీయ నాయకుల జోక్యం అధికంగా ఉండడమే అందుకు కారణమనే విమర్శలున్నాయి. అయితే నిన్న, మొన్నటి వరకు డీఈఓగా గతంలో జిల్లాలో డిప్యూటీ డీఈఓగా పని చేసిన సుబ్బారావు వస్తారని విద్యాశాఖ వర్గాల్లో చర్చ జరిగింది. ఇక్కడికి డీఈఓగా రావాలంటే అమరావతిలోని అధికారి పార్టీ నేతలకు కనీసం రూ.25 లక్షలు చెల్లించాలనే షరతు పెట్టడంతో అంతా మొత్తంలో చెల్లించలేనని చెప్పినట్లు తెలిసింది. కడప, అనంతపురం జిల్లాల్లో ఏదో ఓ జిల్లాకు ఆయన డీఈఓగా వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

28మందికి పదోన్నతులకు ఆమోదం

డిప్యూటీ ఈఓ, ప్రభుత్వ డైట్, బీఈడీ కాలేజీ ప్రిన్సిపాళ్లకు డీఈఓలుగా పదోన్నతులు కల్పించేందుకు మంగళవారం విజయవాడలో జరిగిన మంత్రి సమావేశంలో 28 మంది జాబితాతో డీపీసీ ఆమోదం పొందింది. మొదట్లో 14 మందితో జాబితా తయారు చేశారు. అయితే సర్వశిక్ష అభియాన్ పీఓలుగా కూడా డీఈఓ స్థాయి అధికారులుగా పని చేయాలనే ఉద్దేశం, విద్యాశాఖతో సంబంధంలేని వారు పీఓలుగా వస్తుండడం వల్ల ప్రయోజనం ఉండడం లేదని, అందుకే విద్యాశాఖతో సంబంధం ఉన్న వారిని డీఈఓ స్థాయి వారిని పీఓలుగా నియమించేందుకు మరో 14 మంది జాబితాను తయారు చేసి మొత్తంగా 28 మందికి డీపీసీ ఆమోదం తెలిపింది.

ఈ కారణంతోనే ప్రస్తుత డీఈఓ ఎస్.తాహెరా సుల్తానా మంగళవారం విజయవాడకు వెళ్లారు.

రాఘవరెడ్డికి పదోన్నతి

అధికార పార్టీ నేతలు నిర్ణయించినంత సొమ్ము ఇచ్చి డీఈఓగా జిల్లాకు వచ్చేందుకు ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో పదోన్నతుల జాబితాలో ఉన్నటువంటి కర్నూలు ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డిని డీఈఓగా నియమించేందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ అంగీకరించినట్లు సమాచారం. అయితే మంత్రి మరో రెండు రోజులు వేచి చూసి నిర్ణయించుదామని చెప్పినట్లు తెలిసింది. కాగా ప్రస్తుత డీఈఓ తాహెరా సుల్తానా కూడా తననే కొనసాగించాలని అధికార పార్టీ నాయకుల ద్వారా ప్రయత్నించినా, అధికారులు మాత్రం పీఓగా నియమించేందుకే నిర్ణయించినట్లు చర్చ జరుగుతోంది. ఏదిఏమైనా రెండు, మూడు రోజుల్లో కొత్త డీఈఓ నియమాకంపై ఉత్తర్వులు రానున్నాయి.

కృష్ణమ్మ ఒడికి గణనాథుడు

– శ్రీశైలంలో ఘనంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథులు

శ్రీశైలం: భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల క్షేత్ర పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బుధవారం కృష్ణమ్మ ఒడిలోకి చేర్చారు. ఈ నెల 25న కొలువుంచిన గణనాథులకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు 6వ రోజు గణేశ్ విగ్రహాలను దేవస్థానం టోల్‌గేట్ నుంచి సున్నిపెంట మీదుగా లింగాల గట్టు ప్రాంతానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఊరేగింపు సందర్భంగా యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వన్, టు టౌన్ ఎస్ఐలు వరప్రసాద్, ఓబులేసు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఉండ్రాలయ్యా..దండాలయ్యా!


రామలింగేశ్వర నగర్‌లో వినాయకుని విగ్రహం వద్ద భజన చేస్తున్న భక్తులు


శ్రీనగర్‌కాలనీలో భారీ గణనాథుడు


మాధవనగర్‌లో పంజాబ్ కళాకారుల విన్యాసం


మాధవనగర్‌లో వినాయకుని విగ్రహం వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న భక్తులు

వినాయక చవితి సందర్భంగా కర్నూలు నగరంలో కొలువై ఉన్న గణనాథులకు బుధవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా ఆరోరోజైన బుధవారం స్వామివారిని భజనలు, ప్రార్థనలతో పూజించారు. నగరంలో నెలకొన్న వినాయకుని విగ్రహాల వద్ద ముందుగా నిర్ణయించుకున్న మేరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటరమణ కాలనీ, ఎన్‌ఆర్ పేట, పాత బస్తీ, మాధవనగర్, మద్దూర్‌నగర్, ప్రకాశ్‌నగర్, అశోక్‌నగర్, బళ్లారిచౌరస్తా, రామలింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో వెలసిన గణనాథుని వద్ద సాయంత్రం నుంచి ప్రత్యేక కార్యక్రమాలతో హోరెత్తాయి.

– కర్నూలు(హాస్పిటల్)


వెంకటరమణకాలనీలో గరిక పూజ చేస్తున్న మహిళలు


మద్దూర్‌నగర్‌లో కొలువైన లంబోదరుడు


ప్రకాష్‌నగర్‌లో గణనాథునికి పూజలు

నందవరం.. నూతన రూపం



- పూర్తయిన పశ్చిమ గాలిగోపురం
- భక్తుల కోసం షెడ్ల ఏర్పాటు

బనగానపల్లె: నందవరం చౌడేశ్వరి దేవి ఆలయం కొత్త రూపు దిద్దుకుంటోంది. భక్తుల విరాళాలతో దినదినాభివృద్ధి చెందుతోంది. సంవత్సరానికి కోటిన్నర ఆదాయం లభించే ఈ ఆలయం దేవాదాయ శాఖలో ఏ గ్రేడ్ స్థానం సంపాదించుకుంది. ఆలయంలో సుమారు రూ.8కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఆలయానికి పడమటి భాగంలో రూ.90లక్షలతో నూతనంగా గాలిగోపురాన్ని నిర్మించారు. ఉత్తర, దక్షిణ భాగంలో గాలిగోపురాలు నిర్మాణంలో ఉన్నాయి. ఉత్తర భాగంలో గాలిగోపురం నిర్మాణానికి శాంతిరామ్ విద్యాసంస్థల అధినేత విరాళం అందించారు. ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ పరిచారు. భక్తుల కోసం షెడ్లు ఏర్పాటు చేశారు. మండపం నిర్మాణ పనులతోపాటు మరిన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణంలోనే భక్తుల వసతి సౌకర్యం కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించారు. భక్తుల నుంచి ఇంతవరకు సుమారు రూ.1.50కోట్ల విరాళాలు లభించాయి. దేవస్థానం నిధులు రూ.1.24కోట్లు , సర్వశ్రేయో నిధులు రూ.76 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

భక్తుల విరాళాలతో అభివృద్ధి

ఆలయం అభివృద్ధికి భక్తుల నుంచి భారీగా విరాళాలు అందుతున్నాయి. దేవాదాయ శాఖ నుంచి కూడా నిధులు మంజూరయ్యాయి. దక్షిణ భాగంలోని ఆలయ గాలిగోపురం నిర్మాణంలో ఉంది. దానిని పూర్తి చేయాలంటే దాతలు విరాళాలు అందజేయాలి.

– పి.వి. కుమార్‌రెడ్డి, ఆలయ చైర్మన్

మాస్టర్‌ప్లాన్ ఇలా..

చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. కళ్యాణ కట్ట, అన్నదానం షెడ్, గోశాల షెడ్, భక్తుల వసతి సౌకర్యం కోసం 50 గదుల నిర్మాణం గార్డెన్ ఏర్పాటు మాస్టర్‌ప్లాన్‌లో ఉన్నాయి. ప్రతిపాదనలు తయారు చేసి ఆమోదం కోసం పై అధికారులకు పంపినట్లు ఆలయ ఈఓ రామానుజన్ తెలిపారు. ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం నుంచి ఏడు రోజులపాటు ఆలయంలో రాయబారాది, జ్యోతి, రథ, వసంతోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాల్లో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరువుతారు.


భక్తుల సౌకర్యం కోసం ఆలయ ప్రాంగణంలో నిర్మించిన రేకుల షెడ్


నూతనంగా నిర్మించిన పడమటి భాగం గాలిగోపురం


నిర్మాణంలో ఉన్న దక్షిణభాగం గాలిగోపురం

చిట్టి చేతులు.. నేర్వని చక్కని రాతలు



ఈ ఫొటోలో కనిపిస్తున్న నలుగురు బాలురుతో పాటు మరో పదిమంది దాకా దాదాపు రెండు సంవత్సరాలుగా ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత చెప్పులు సేకరించుకుని పట్టణంలో విక్రయిస్తూ ఉంటారు. బస్టాండు వెనుక పూరి గుడిసెల్లో నివాసాలున్నప్పటికీ వీరిని బడికి పంపించేందుకు ఎవరూ ప్రయత్నించలేదు.

- పెరుగుతున్న బాలకార్మికులు
- అభాసుపాలవుతున్న విద్యాహక్కు చట్టం
- అమలుకాని ఆపరేషన్ ముష్కాన్
- చోద్యం చూస్తున్న అధికారులు



ఇక్కడ చేతిలో గుడ్డముక్కను ముక్కుదగ్గర పెట్టుకుని పీలుస్తూ ఆనందంలో తేలిపోతున్న బాలిక... ఆళ్లగడ్డ పట్టణంలోని కడప రోడ్డులో నివాసముండే కుటుంబానికి చెందినది. బాలికతోపాటు మిగతా ఇద్దరు చిన్నారులు ఉదయం లేచింది మొదలు చెత్తదిబ్బల వెంట తిరుగుతూ కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు సేకరించుకొని వచ్చిన చిల్లర డబ్బులతో మత్తుకు బానిసలై పోతున్నారు. ఇలాంటి వారిలో కొందరు బాలికలు 13 సంవత్సరాలకే తల్లులవుతున్నారు.

మత్తుకు చిత్తు


గమ్యం లేని ప్రయాణం..

ఆళ్లగడ్డ: తరగతి గదిలో పలకాబలపం పట్టాల్సిన చిన్నారులు..శ్రామికులుగా మారుతున్నారు. చిత్తు కాగితాల వేటలో వారి భవిష్యత్ నలిగిపోతోంది. కొందరు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. పాలకుల వైఫల్యం.. అధికారుల నిర్లక్ష్యం.. ఫలితం బాలకార్మిక వ్యవస్థ రోజురోజుకూ పెరిగిపోతోంది. విద్యాహక్కు చట్టం అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఆళ్లగడ్డలో కనిపిస్తున్న వీధి బాలలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

బడి పిలుస్తోంది..బడిబాట.. ఇలా ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కావడం లేదు. జిల్లాలో సుమారు 2000 మంది బాల కార్మికులు ఉన్నారని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఆళ్లగడ్డ నియోజవర్గ పరిధిలో వీరి సంఖ్య 50 అని రికార్డులు వ్యక్తపరుస్తున్నాయి. అయితే వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంది. ఆళ్లగడ్డ పట్టణంలోనే వందల మంది చిన్నారులు బడిబయట ఉన్నారు. వీరంతా గుంపులు గుంపులుగా వీధుల వెంట తిరుగుతూ చెత్త కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు సేకరిస్తూ జీవనం సాగిస్తున్నారు. బహిరంగంగా మత్తు పదార్థాలు పీల్చుస్తూ మత్తులో జోగుతున్నారు. గత ఏడాది మత్తులో ఓ బాలిక..ఓ యువకుడిని రాయితో కొట్టి చంపేసి కంపచెట్లలో పడేసిన ఘటన వెలుగుచూసింది. చిరిగిన దుస్తులు.. పీక్క పోయిన మొఖం.. చెరిగిన జుట్టుతో చిన్నారులు తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు.

అటకెక్కిన ఆపరేషన్ ముష్కాన్

బడిఈడు పిల్లలు పాఠశాల బయట ఉన్నారని తెలుసుకుని వారిని దగ్గరలోని వసతి గృహాల్లో చేర్పించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆపరేషన్ ముష్కాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఒక్కో పోలీస్ సర్కిల్ పరిధిలో సీఐ, ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లు సభ్యులుగా ఉంటారు. వీరు..బడి బయట ఉన్న చిన్నారులు గుర్తించి వారికి కుటుంబ సభ్యులుంటే వారితో చర్చించాలి. చిన్నారులను వారికి ఇష్టమైన పాఠశాలల్లో చేర్పించి వారికి అవసరమైన వసతి కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డలో అమలు కావడం లేదు.

చర్యలు తీసుకుంటున్నాం

వీధిబాలలు ఎక్కువగా డోన్, పత్తికొండ, ఆదోని, ఆలూరు తదితర ప్రాంతాలనుంచి వలసలు వచ్చిన వారని తెలుస్తోంది. వీరిని బడిలో చేర్పించేందుకు ప్రయత్నించగా.. మేము అక్కడ పాఠశాలల్లో చేరిన వారమే అని చెబుతున్నారు. అయినా ఇందులో కొందరిని ఆళ్లగడ్డ పట్టణంలోని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.


– శోభా వివేకవతి, ఎంఈఓ

జలం కాదు.. గరళం!


నీళ్లన్నీ కలుషితమే..

పత్తికొండలో కలుషిత నీరు సరఫరా అవుతోంది. పట్టణంలో 17 వార్డు సంజీవరాయనగర్ కాలనీలో సమస్య ఎక్కువగా ఉంది. కాలనీలో 2,500 మంది జీవనం సాగిస్తున్నారు. రెండు రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నీళ్లు తాగేందుకు కాదుకదా.. స్నానం చేయడానికి పనికిరావడం లేదు. నీళ్లు శరీరంపై పడితే దురద వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండను ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు కనీసం తాగు నీరు కూడా సరఫరా చేయలేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నీటి సమస్య పరిష్కారం కోసం మొదటి సారి రూ.70లక్షలు, రెండోసారి రూ.50 లక్షలు మంజూరు చేసిన నిధులను అధికార పార్టీ నాయకులు దుర్వినియోగం చేశారనే విమర్శలు ఉన్నాయి. పత్తికొండలో నీరు కలుషితమైన మాట వాస్తమేనని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణకుమార్ తెలిపారు. వర్షాలు పడుతుండడంతో ఇలా జరుగుతోందని, చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– పత్తికొండ


సరఫరా అవుతున్న కలుషిత నీరు ఇవే..

ఎడ్యుశాట్‌తో విద్యారంగంలో మార్పు

- ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాదరావు
- ఆర్‌యూలో అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ సెమినార్
- పరిశోధనాత్మక వివరాలతో సావనీర్ విడుదల


మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ (ఇన్‌సెట్లో) సావనీర్ విడుదల దృశ్యం

కర్నూలు(ఆర్‌యూ): ఎడ్యుశాట్ ద్వారా విద్యారంగంలో మార్పులు రానున్నాయని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాదరావు తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీలో ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సెమినార్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా డాక్టర్ వరప్రసాదరావు మాట్లాడుతూ.. త్వరలో ఎడ్యుకేషన్ విభాగం కోసం ఎడ్యుశాట్‌ను ప్రయోగిస్తున్నామని తెలిపారు. ఫలితంగా విద్యార్థులకు వీడియో ద్వారా విద్యా బోధన చేయవచ్చన్నారు. శాటిలైట్ తయారీ విధానం, అది పనిచేసే విధానం, దాన్ని ఎలా లాంచ్ చేస్తారనే విషయాలను విద్యార్థులకు సవివరంగా విపులీకరించారు. నిట్ వరంగల్ అధ్యాపకులు డాక్టర్ సాయిప్రసాద్.. ఆప్టికల్ ఫైబర్ సెన్సార్ల గురించి వివరించారు. డాక్టర్ రాజిరెడ్డి.. లిథియం అయాన్ బ్యాటరీల పని విధానం, తక్కువ పరిమాణంలో ఎక్కువ శక్తినిచ్చే బ్యాటరీల తయారీ గురించి చెప్పారు. అంతకంటే ముందు యోగి వేమన విశ్వవిద్యాలయం ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె.కృష్ణారెడ్డి సెమినార్ ముఖ్య ఉద్దేశాన్ని తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేయనున్న ఆచార్యులు పుణ్యశేషుడుకు వైస్ చాన్స్‌లర్ వై.నరసింహులు దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి వర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించి స్వాగతోపన్యాసం చేశారు. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ పుణ్యశేషుడు కీలకోపన్యాసం చేశారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా ప్రొఫెసర్ డాక్టర్ సి.వి.కృష్ణారెడ్డి వ్యవహరించారు. ఈసీ మెంబర్లు డాక్టర్ ఆర్.సంజీవరావు, డాక్టర్ అబ్దుల్ ఖాదర్, కో–కన్వీనర్లు డాక్టర్ మహమ్మద్ దాదా, డాక్టర్ తన్వీర్ ఆలం, డాక్టర్ హనుమేష్, డాక్టర్ ధరణిధర్, డాక్టర్ శివశంకర్ యాదవ్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రామకృష్ణ, పీఆర్వో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవుల అభివృద్ధే లక్ష్యం

- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(సీసీఎఫ్) గోపీనాథ్


పర్యావరణ కేంద్రంలో లైబ్రరీని పరిశీలిస్తున్న సీసీఎఫ్, డీఎఫ్‌ఓ

మహానంది: రాష్ట్రంలో అడవుల సంరక్షణ , అడవుల అభివృద్ధే లక్ష్యంగా అటవీశాఖ కృషి చేస్తోందని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(సీసీఎఫ్) గోపీనాథ్ తెలిపారు. మహానందిలోని పర్యావరణ కేంద్రాన్ని రూ. 6.5లక్షలతో సుందరంగా తీర్చిదిద్దడంతో బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భౌగోళిక విస్తీర్ణం ప్రకారం 23 శాతం అడవులు ఉన్నాయని, వాటిని 50శాతం మేరకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో ఇప్పటి వరకు 15 లక్షల మొక్కలు నాటించామని, మరి కొద్దిరోజుల్లో ఆ సంఖ్యను 50లక్షలకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

సిబ్బంది కొరత..

వారంలో ప్రతి శనివారం మొక్కలు నాటిస్తున్నామని, అందులో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, రైతులు వ్యవసాయ పొలాల్లో, గ్రామీణ ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటిస్తున్నామని చెప్పారు. నవంబరులోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని అన్నారు. అటవీశాఖలో గత ఆరేళ్లుగా ఎలాంటి నియామకాలు జరగలేదని, 30శాతం సిబ్బంది కొరత ఉందన్నారు. అటవీశాఖలో భద్రత దృష్ట్యా ఔట్‌సోర్సింగ్ ప్రక్రియ లాంటి వాటి ద్వారా నియామకాలు జరగలేదన్నారు.

పర్యావరణ కేంద్రానికి హంగులు..

మహానంది పర్యావరణ కేంద్రంలో వివిధ వన్యప్రాణుల అరుపులు ఎలా ఉంటాయో తెలిపేలా సౌండ్ సిస్టమ్స్, విజువల్స్ చూసే అవకాశాన్ని కల్పిస్తున్నామని గోపీనాథ్ తెలిపారు. వన్యప్రాణులు, వాటి సంరక్షణ చట్టాలు, అడవులు, విజ్ఞానం, ఇతర సంబంధిత పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. పెద్దలు రూ. 10, పిల్లలు రూ. 5 చెల్లించాల్సి ఉంటుందన్నారు.